



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక






సంపుటి: 4 సంచిక: 30, పేజీలు - 08

సోమవారం, మే 27, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati


## హస్తం గూటికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.?

### - కిషన్ రెడ్డి, కోమటిరెడ్డిల వ్యాఖ్యల మర్మం ఏంటి.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎన్నికల్లో ప్రతీ పార్టీ తన ప్రత్యర్థి పార్టీని దెబ్బ తీసేందుకు మైండ్ గేమ్ కు పాల్పడుతుంది. అయితే ఎన్నికల తర్వాత చేసే సన్సేషనల్ కామెంట్స్ మైండ్ గేమ్ లో భాగమా, రియల్ గేమ్ లో భాగమా అన్నది ఇప్పుడు తెలంగాణలో ఉత్కంఠకు తెరలేపుతోంది. తెలంగాణలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు ప్రధాన పార్టీలుగా తమ పట్టు నిలుపుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. అయితే శాసనసభ ఎన్నికలకు ముందు ఉన్న రాజకీయ చిత్రం ఒకటియితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పొలిటికల్ పిక్చర్ మారిపోయింది. అప్పటివరకు ఒంటి చేత్తో తెలంగాణ రాజకీయాలు శాసించిన కేసీఆర్ ఒంటరి అయిన పరిస్థితి. తెలంగాణలో రాజకీయ సమాధి అయిపోయిందనుకున్న కాంగ్రెస్ రేవంత్ రెడ్డి నాయకత్వంలో పునరుజ్జీవం పొంది పొలిటికల్ గా కీ ప్లేయర్ అయింది. ఇక ఎన్నికల ముందు తెలంగాణలో అధికారంలోకి వచ్చే పార్టీగా లేదా ప్రత్యామ్నాయ పార్టీగా రూపొందుతుందనుకున్న కమలం పార్టీ అనుకున్నంత ఫలితాలను సాధించలేకపోయి తన ఛాన్స్ కోసం ఎదురు చూస్తోంది. అయితే ఇప్పుడు రెండు జాతీయ పార్టీల వ్యూహాలను ఎదుర్కొని బీఆర్ఎస్ పార్టీ నిలదొక్కుకోవడం ఛాలెంజింగ్ గా మారింది.

#### పొలిటికల్ మైండ్ గేమ్ కేసీఆరే ప్రారంభించారా.?

సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓ మీడియాతో మాట్లాడిన బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ తమతో 25 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యు టచ్ లో ఉన్నారని చెప్పడం చర్చాంశనీయంగా మారింది. అయితే అంతకు ముందే బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచి ఇటీవల కాంగ్రెస్ లో చేరిన కడియం శ్రీహరి వంటి నేతలు మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని చెబుతూనే ఉన్నారు. ఆరు నెలల్లో ప్రభుత్వం పడిపోవడం ఖాయమని కామెంట్లు చేశారు. అయితే స్వయానా కేసీఆర్ 25 మంది ఎమ్మెల్యేలు తమతో టచ్ లో ఉన్నారని చెప్పడం,

6లో ▶

## పెట్రోల్, డీజిల్ కారణంగానే రాజ్‌కోట్ అగ్ని ప్రమాదం

### - రూ.500 టికెట్ ఆఫర్లో రూ.99 కే



**రాజ్‌కోట్ (ప్రశ్న న్యూస్)** గుజరాత్‌లోని రాజ్‌కోట్ నగరంలో జరిగిన ఫైర్ యాక్సిడెంట్ ప్రస్తుతం దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనంగా మారింది. టీఆర్పీ గేమింగ్ జోన్‌లో అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న సమయంలో 300 మంది ఉన్నట్లు అధికారులు తెలిపారు. గేమింగ్ జోన్ కావడంతో అందులో చిన్న పిల్లలే ఎక్కువ మంది ఉన్నారని పేర్కొన్నారు. ఇక ఈ దుర్ఘటనలో చనిపోయిన వారి సంఖ్య 33 కు చేరగా ఇంకా శిథిలాల కింద గాలింపు కొనసాగుతూనే ఉంది. భారీగా మంటలు చెలరేగడంతో చాలా మంది ఆ మంటల కిందే కాలి బూడిదైనట్లు అనుమానిస్తున్నారు. ఇక కొందరి మృతదేహాలు బాగా కాలిపోవడంతో గుర్తించడానికి కూడా వీలు లేకుండా పోయిందని దీంతో బాధితులు ఎవరు అనేది కనిపెట్టలేకపోతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ క్రమంలోనే రంగంలోకి దిగిన రాజ్‌కోట్ సిటీ స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ పోలీసులు.. అసలు టీఆర్పీ గేమింగ్ జోన్‌లో అగ్ని ప్రమాదం జరగడానికి గల కారణాలను అన్వేషిస్తున్నారు. అయితే

6లో ▶

## ఫలితాలు రాకముందే వైసీపీ చేతులెత్తేసిందా.?

### కారణం అదేనా.?




**అమరావతి (ప్రశ్న న్యూస్)** హెూరాహెూరీగా జరిగిన ఎన్నికల సమరంలో అలసి సొలసిపోయిన అభ్యర్థులంతా విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విశ్రాంతి సమయంలో ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులంతా తమ తమ నియోజకవర్గాల్లో పోలింగ్ సరళి ఎలా ఉంది? ఎంత శాతం నమోదైంది? మహిళలు ఎవరికి ఓటేశారు? పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఎవరికి అనుకూలం? తాము ఖర్చుపెట్టినదానికి న్యాయం జరుగుతుందా? అనే లెక్కల్లో ఉండిపోయారు. కేంద్ర కార్యాలయాల్లో ఆయా పార్టీల అధినేతలు కూడా కూడికలు, తీసివేతలు చేస్తున్నారు.

#### పెరిగిన పోలింగ్ శాతం ప్రభుత్వ వ్యతిరేకతేనా.?

రాష్ట్రవ్యాప్తంగా 82 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. గత ఎన్నికల్లో 80 శాతానికి పైగా పోలింగ్ నమోదవగా ప్రభుత్వ వ్యతిరేక ఓటు భారీగా పడి 151 సీట్లతో వైసీపీ అధికారంలోకి రాగలిగింది. ఈసారి గతంకంటే పోలింగ్ శాతం పెరిగింది. అదంతా ప్రభుత్వ అనుకూల ఓటు అని వైసీపీ చెబుతుండగా, ప్రభుత్వ వ్యతిరేక ఓటు అని తెలుగుదేశం పార్టీ చెబుతోంది. వాస్తవానికి పోలింగ్ సరళిని పరిశీలిస్తే ఎంతో అనుభవమున్న రాజకీయ నాయకులకు సైతం ఏ పార్టీ అధికారంలోకి వస్తోంది? మహిళలు ఎవరికి ఓటేశారు? ప్రజలు ఏ పార్టీని ఆదరించారు? అనే విషయాలను సులువుగా చెప్పగలుగుతారు.

#### యువతలో మెజారిటీ ఓట్లు కూటమికే

ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటేశారని దాదాపుగా అందరూ భావిస్తున్నారు. అలాగే మహిళల్లో 60 శాతం మంది టీడీపీకి, 40 శాతం మంది వైసీపీకి ఓటు

6లో ▶

## పోస్టల్ బ్యాలెట్‌పై ఈసీ మార్గదర్శకాలు




అమరావతి (ప్రశ్న న్యూస్) పోస్టల్ బ్యాలెట్‌పై కేంద్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. రిటర్నింగ్ అధికారి సీల్ లేకున్నా పోస్టల్ బ్యాలెట్లను తిరస్కరించవద్దని స్పష్టం చేసింది. ఈ మేరకు ఈసీ మార్గదర్శకాలను సీఈవో ముకేశ్ కుమార్ మీనా అన్ని జిల్లాల అధికారులకు పంపించారు. 'ఆర్వో సంతకం ఉన్న పోస్టల్ బ్యాలెట్స్ చెల్లుబాటవుతాయి. 'ఫామ్ 13ఏ'పై ఆర్వో సంతకంతో పాటు అన్ని వివరాలు ఉండాలి. అలా ఉండి స్టాంప్ లేకపోయినా ఆ బ్యాలెట్ చెల్లుబాటు అవుతుంది. ఆర్వో సంతకంతో పాటు బ్యాలెట్ ధ్రువీకరించే రిజిస్టర్‌తో సరిపోల్చుకోవాలి. ఫామ్ 13ఏలో ఓటరు, ఆర్వో సంతకం, బ్యాలెట్ సీరియల్ నెంబర్ లేకుంటే

6లో ▶

## 50 రోజుల్లోనే రూ.1100 కోట్ల కుంభకోణం

### - కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఆరోపణలు

- అధికారంలోకి వచ్చీ రాగానే స్కాంలకు తెరలేపిందని ఫైర్
- సన్నబియ్యం కొనుగోళ్లలో అక్రమాలు జరిగాయన్న మాజీ మంత్రి
- గ్లోబల్ టెండర్ల పేరుతో కుంభకోణం చేసిందని ఆరోపణ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ భారీ కుంభకోణానికి శ్రీకారం చుట్టిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. పౌరసరఫరాల శాఖలో 35 లక్షల టన్నుల ధాన్యం సేకరణ కోసం పిలిచిన గ్లోబల్ టెండర్లు మొదటి కుంభకోణమని ఆరోపించారు. మధ్యాహ్న భోజన పథకం కోసం 2 లక్షల 20 వేల మెట్రిక్ టన్నుల సన్నబియ్యం కొనుగోళ్లు పేరిట మరో కుంభకోణం జరిగిందని కేటీఆర్ ఆరోపించారు. ఈ రెండు కలిపితే రూ. 11,00 కోట్ల కుంభకోణానికి కాంగ్రెస్ ప్రభుత్వం తెరలేపిందని కేటీఆర్ ఆరోపించారు. అధికారంలోకి వచ్చి 50 రోజులు కాకముందే ఈ దోపిడికి కాంగ్రెస్ ప్రభుత్వం తెరలేపిందని విమర్శించారు.

6లో ▶

## రూ.30 కోట్లతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్ల కొనుగోలు

### - ఈసీకి రఘునందన్ రావు ఫిర్యాదు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** వరంగల్-నల్గొండ-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను అధికార కాంగ్రెస్ పార్టీతోపాటు ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ పార్టీపై బీజేపీ నేత, మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు సంచలన ఆరోపణలు చేశారు. ఈ ఎన్నికల్లో రూ.30 కోట్లతో ఓట్ల కొనుగోలుకు బీఆర్ఎస్ పార్టీ తెరలేపిందని చెప్పారు. డబ్బులు పంచి గెలవాలని ప్రయత్నం చేస్తున్నందుకు బీఆర్ఎస్ పార్టీ గుర్తింపును రద్దు చేయాలని రఘునందన్ రావు డిమాండ్ చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు కొనాలన్న బీఆర్ఎస్ పార్టీ ప్రయత్నం ఆపాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్రాజ్‌కు రఘునందన్రావు మెయిల్ద్వారా ఫిర్యాదు చేశారు. ఓ బ్యాంక్‌లోని బీఆర్ఎస్ అధికారిక ఖాతా నుంచి 30 మంది ఎన్నికల ఇంఛార్జులకురూ. కోటి చొప్పున నగదు బదిలీ జరిగినట్లు రఘునందన్ ఆరోపించారు. అంతేగాక, బ్యాంక్ అకౌంట్ వివరాలను ఎన్నికల సంఘానికి రాసిన లేఖతో జతపరిచారు. దీనిపై వెంటనే చర్యలు చేపట్టాలని లేకుంటే కోట్లాది రూపాయలను ఓట్ల కొనుగోలుకు ఉపయోగిస్తారని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఖాతాను వెంటనే ఫ్రీజ్ చేసి విచారణ జరపాలని రఘునందన్ రావు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ డబ్బు ద్వారా మాత్రమే ఎన్నికలు గెలవాలనే దుర్మార్గమైన ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కారు పార్టీ చిల్లర ప్రయత్నాలు చేసిందని రఘునందన్ రావు విమర్శించారు. ఇది ఇలావుండగా, సోమవారం (మే 27వ తేదీన) జరిగే వరంగల్ - నల్గొండ - ఖమ్మం

6లో ▶

## తెలంగాణలో ఈదురుగాలులతో వర్ష బీభత్సం

### - ఆరుగురు మృతి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులతో వర్షం బీభత్సం సృష్టిస్తోంది. నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండలం ఇంద్రకల్‌లో ఆదివారం గోడ కూలి నలుగురు కార్మికులు మృతి చెందారు. మరో ఇద్దరు కార్మికులకు గాయాలు కాగా స్థానికులు ఆస్పత్రికి తరలించారు. వీరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. భారీ వర్షం, ఈదురుగాలులకు కోళ్ల ఫారం ప్రహరీ గోడ ఒక్కసారిగా కుప్పకూలింది. మృతుల్లో ఇద్దరు కూలీలు, యజమాని మల్లేష్, ఓ చిన్నారి ఉన్నట్లు తెలుస్తోంది. అటు, ఇదే జిల్లాలోని తెలకపల్లి మండల కేంద్రంలో పిడుగుపాటుకు ఓ వ్యక్తి మృతి చెందాడు.

#### భారీ వృక్షం విరిగి..

అటు, మేడ్చల్ జిల్లా శామీర్‌పేట సమీపంలో ఈదురుగాలులకు ఓ భారీ వృక్షం విరిగి బైకర్‌పై పడింది. ఈ ప్రమాదంలో నాగిరెడ్డి అనే వ్యక్తి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

6లో ▶

## తెలంగాణ ప్రతిష్ట చాటేలా 'జయ జయహే తెలంగాణ' సంగీతం

### - కీరవాణి స్టూడియోలో రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ రాయదుర్గంలోని సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి స్టూడియోను ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా జయ జయహే తెలంగాణ గేయంపై కవి అందెశ్రీ, సంగీత దర్శకులు కీరవాణితో రేవంత్ రెడ్డి చర్చించారు. ఇటీవలే తెలంగాణ రాష్ట్ర గేయం రికార్డింగ్ పూర్తయిందని తెలుసుకుని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గేయంలో మార్పులు చేర్పులపై మరోసారి సమాలోచనలు చేసిన్నట్లు తెలుస్తోంది. తెలంగాణ ఉద్యమానికి ఊపునిచ్చిన 'జయ జయహే

6లో ▶

## గుట్కా తయారీ, అమ్మకంపై నిషేదం

- తెలంగాణ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం
- ప్రభుత్వ ఉత్తర్వులు జారీ




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో మత్తు పదార్థాల వినియోగంపై రేవంత్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. డ్రగ్ ఫ్రీ స్టేట్‌గా రాష్ట్రాన్ని మార్చాలని సీఎం అధికారులను

6లో ▶

## ఐపీఎల్ టైటిల్ కోల్‌కతాదే

### - చిత్తుగా ఓడిన హైదరాబాద్



**చెన్నై (ప్రశ్న న్యూస్)** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్ ఆద్యంతం ఉత్కంఠగా సాగినప్పటికీ ఫైనల్ మ్యాచ్ చప్పగా సాగింది. ఏకపక్షంగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో హైదరాబాద్‌ను చిత్తు చేసి టైటిల్ నెగ్గింది కోల్‌కతా నైట్ రైడర్స్. సన్‌రైజర్స్ విధించిన 114 పరుగుల లక్ష్యాన్ని ఆడుతూ పాడుతూ ఛేదించింది. ఐపిఎల్ 2024 పదిహేడో సీజన్‌లో రికార్డులు బద్దలు

6లో ▶

## జగిత్యాల జిల్లాలో అరుదైన దెయ్యం చేప



**రాయికల్ (ప్రశ్న న్యూస్ )** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ధావన్ పల్లి గ్రామంలో భూక్య తిరుపతి నాయక్ మత్స్యకారుడు రైతు ఆక్వా కల్చర్లో ఓ అరుదైన చేప కనిపించింది. దీనిని దెయ్యం చాపే గా గుర్తించారు. ఇది కేవలం మాంసాహారి కావడంతో రైతు తీవ్ర నష్టపోయామని వాపోయాడు. కోరమేను చాపల పెంపకం భాగంగా 18 లక్షల రూపాయలు పెట్టుబడి పెడితే ఈ విధంగా నష్టపోయామని ఈ రైతు ఆవేదనగా గురి అయ్యారు. ప్రభుత్వం స్పందించి తనకు న్యాయం చేయాలని వేడుకుంటున్నాడు.

## ప్రముఖ సింగర్, స్పోర్ట్స్ జర్నలిస్ట్ కు ప్రతిష్టాత్మకమైన పురస్కారం

**- సుమన్ ఆర్ట్ థియేటర్ వారిచే పురస్కారం అందుకున్న మహావాది సుధీర్**




మంథని ( ప్రశ్న న్యూస్ ) ప్రముఖ సుమన్ ఆర్ట్ థియేటర్ వారు ప్రతి సంవత్సరం అందజేస్తున్న బ్రిలియన్సీ ప్రిస్టేజెస్ 2024 అవార్డు ప్రముఖ సింగర్, స్పోర్ట్స్ కామెంటేటర్ మహావాది సుధీర్ అందుకున్నారు. శనివారం రాత్రి బిర్లా ప్లానిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ఆయన అవార్డు స్వీకరించారు. గత మూడు దశాబ్దాలుగా వివిధ ఇంగ్లీష్ పత్రికల్లో స్పోర్ట్స్ ఇన్చార్జిగా విధులు నిర్వహించిన సుధీర్ మహా వాది ప్రస్తుతం వివిధ క్రీడలకు దూరదర్శన్ తో పాటు స్టార్ స్పోర్ట్స్ సోనీ స్పోర్ట్స్ తదితర టీవీ ఛానల్ లో కామెంట్ లెటర్ గా విధులు నిర్వహిస్తున్నారు. అలాగే స్పోర్ట్స్ ఎనలిస్ట్ గా, ముఖ్యంగా ప్రముఖ హిందీ గాయకుడు స్వర్గీయ కిషోర్ కుమార్ సాంగ్స్ పాడుతూ ప్రేక్షకుల మనలను పొందుతున్నారు. మంథని గ్రామానికి చెందిన సుధీర్ కు అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## గ్రామదేవతల కు పూజలు నిర్వహించిన దమ్మన్నపేట గ్రామస్తులు



ధర్పల్లి( ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం దమ్మన్న పేట్ గ్రామంలో గ్రామ దేవతల పండుగను ఘనంగా నిర్వహించిన గ్రామ అభివృద్ధి కమిటీ ప్రజాప్రతినిధులు , ఈ కార్యక్రమం ఉదయం గ్రామంలోని మహిళలు, ప్రజలు స్నానం ఆచరించి కొత్త బట్టలు వేసుకొని మంగళహారతులచే పోతురాజు నృత్యాలతొ గ్రామం నుండి గ్రామ దేవతలు ఉన్నచోటికి డప్పుల సప్పులచే మంగళ హారతులతో కన్నుల పండుగగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం గ్రామ దేవతలకు పూజలు నిర్వహిస్తూ తరతరాల నుంచి వస్తున్న ఆచారం ఈతరం వారు కూడా పాటిస్తూ కోళ్లు మేకల దేవికి బలి ఇస్తూ పోతరాజుల నృత్యల చే పూనకం వచ్చిన దేవతలు ఆవహించగా వారు ఊర్లో జరిగే జరగబోయే పరిస్థితిని వివరిస్తూ పండుగ ఎలా నిర్వహించాలో చెబుతూ దేవత రూపంలో ఉండి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు గ్రామంలో మంచి జరగాలని దేవత ఆవహించిన వారు జరగబోయే భవిష్యత్తును గ్రామానికి రక్షగా దేవత ఉండాలని కోరుకుంటూ పండుగను నిర్వహిస్తున్నారు. ఈ పండుగలో గ్రామ అభివృద్ధి కమిటీ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ భరోసా



వెల్గటూర్ (ప్రశ్న న్యూస్) జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కప్పారావు పేట బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గాజుల లచ్చయ్య కుమారుడు రాకేశ్ పై గత 15 రోజుల క్రితం దాడి జరిగింది. ఈ నేపథ్యంలో ఆదివారం రోజున రాకేష్, లచ్చయ్యను కలిసి పరామర్శించారు మాజీ మంత్రి, పెద్దపల్లి పార్లమెంటు ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్. అనంతరం సంఘటన గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు న్యాయం జరిగేలా చేస్తామని భరోసా ఇచ్చారు.

# ఆర్థిక స్వావలంబన.. స్వయం అభివృద్ధికి శ్రీకారం

**- ట్రాన్స్ జెండర్స్ ఉపాధికి బాటలు**

**- గత 6 మాసాల క్రితమే ప్రత్యేక ప్రణాళిక రూపకల్పన మరియు ప్రతిపాదనలకు శ్రీకారం**

**త్వరలో పెట్రోల్ పంప్ ఏర్పాటుకు చర్యలు**



**సిరిసిల్ల ( ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలోనే ప్రపథమంగా ట్రాన్స్ జెండర్ల ఆర్థిక స్వావలంబన, స్వయం అభివృద్ధికి ప్రభుత్వం జనవరిలో ప్రతిపాదనలకు శ్రీకారం చుట్టింది. ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు, ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లేందుకు మార్గం సుగమం అయింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పెట్రోల్ పంప్ త్వరలో ఏర్పాటు కానుంది. జిల్లాలోని ట్రాన్స్ జెండర్ లకు మంచి అవకాశాలు అందించేందుకు పెట్రోల్ పంప్ ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రూపొందించడం జరిగింది. అనంతరం ఫిబ్రవరి మాసంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో ఈ అంశాన్ని జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టితో వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

### వీ-హబ్ తో ఒప్పందం

ట్రాన్స్ జెండర్లకు సమాన అవకాశాల చట్టం ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లా యంత్రాంగం కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు వారి సంక్షేమానికి కృషి చేస్తున్నది. జిల్లాలో ఇప్పటివరకు 25 మంది ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు కార్డులు జారీ చేశారు. వారి స్వయం ఉపాధి కోసం వివిధ రకాల శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసేందుకు వీ-హబ్ తో ఒప్పందం చేసుకోవడం జరుగుతున్నది.

### పెట్రోల్ పంప్ ఏర్పాటుకు ఎన్.ఓ.సీ

ట్రాన్స్ జెండర్లు సమాజంలో మంచి అవకాశాలతో జీవించేందుకు, అలాగే పునరావాసం కోసం దీర్ఘకాలిక లక్ష్యంతో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఒక పెట్రోల్ పంపు ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. దీనికి సంబంధించిన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్.ఓ.సీ) ఇవ్వడం జరిగింది. ఇండియన్ ఆయిల్ కంపెనీ వారు ఇక్కడ పెట్రోల్ పంప్ ను మంజూరు చేశారు. ప్రస్తుతం జిల్లా కేంద్రం రెండో బైపాస్ లోని వైద్య కళాశాల ఎదురుగా ఉన్న వి.వింగ్ పార్కులో వీటికి సంబంధించిన నిర్మాణ కార్యక్రమాలు మొదలుపెట్టేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. కలెక్టర్ అనురాగ్ జయంతి పర్యవేక్షణలో కార్యక్రమాలు చురుగ్గా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం నిర్మాణ దశలో ఈ కార్యక్రమాలు ఉన్నాయి.

### రూ. మూడు కోట్ల వ్యయం

పెట్రోల్ పంపు ను దాదాపు రూ. మూడు కోట్ల వ్యయంతో నిర్మించబోతున్నారు. దీని నిర్మాణంతో ఈ పంప్ లో 15 మంది ట్రాన్స్ జెండర్ల కు ప్రత్యక్ష ఉపాధి లభించనుండగా, మరో పదిమందికి పరోక్షంగా ఉపాధి లభించే అవకాశాలు ఉన్నాయి. ఇందులో భాగంగా జిల్లాలోని ట్రాన్స్ జెండర్ల కు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పూజారి గౌతమి అవగాహన కార్యక్రమాలను ఇటీవల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించారు. పెట్రోల్ పంప్ నిర్వహణ పై ట్రాన్స్ జెండర్ల కు త్వరలో శిక్షణ కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఈ మేరకు జిల్లా సంక్షేమ అధికారి (నోడల్ ఆఫీసర్) లక్ష్మీరాజం ప్రణాళిక రూపొందిస్తున్నారు.

### శాశ్వత ఉపాధికి మార్గం

**బీ. మధుషా, సిరిసిల్ల**




జిల్లా అధికారులు మాకు ఉపాధి కల్పించేందుకు పెట్రోల్ పంప్ ఏర్పాటు చేస్తున్నారు. దీనిపై ఇటీవల సమావేశం నిర్వహించారు. మాకు శాశ్వతంగా పని దొరుకుతుంది. ఆర్థికంగా ఎంతో మేలు చేకూరుతుంది. దీనిని సద్వినియోగం చేసుకుంటాం.

### ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్తాం

**పీ సుప్రియ, సిరిసిల్ల**




ఇండియన్ ఆయిల్ కంపెనీ ఆద్వర్యంలో పెట్రోల్ పంప్ ఏర్పాటు చేయడంతో మేము ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు మంచి అవకాశం వచ్చింది. ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లేందుకు మార్గం ఏర్పడింది. మిగితా ట్రాన్స్ జెండర్ల కు మేము మార్గదర్శకులుగా నిలుస్తాం.

### చట్టం స్ఫూర్తితో ముందుకు వెళదాం

**లక్ష్మీరాజం జిల్లా సంక్షేమ అధికారి(నోడల్ ఆఫీసర్)**

ట్రాన్స్ జెండర్ ల కోసం భారత ప్రభుత్వం తీసుకొచ్చిన సమాన అవకాశాల చట్టం 2019 ప్రకారం జిల్లా మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు జిల్లాలో పలు వినూత్న అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. వారి జెండర్ సెన్సిటివిటీని వారు ఆశించిన విధంగా నమోదు చేయడానికి వారి లింగ మార్పిడి విషయంలో ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం వారికి ఐడి కార్డులు ఇష్యూ చేస్తున్నాము. అలాగే వారికి శాశ్వత ఉపాధి కోసం జనవరి లో ప్రభుత్వం నుంచి వచ్చిన సూచనలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నది. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మార్గదర్శకత్వం లో వారిని శిక్షణకు కూడా పంపించడం జరుగుతుంది.

## బోనం ఎత్తిన ధర్పల్లి ఎంపీపీ నల్ల సారిక హనుమంత్ రెడ్డి



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామ దేవత పూజలు ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే నిద్ర లేచి మహిళలు తలంటి స్నానం చేసి కొత్త బట్టలు వేసుకొని గ్రామ దేవతకు మొక్కులు తీర్చుకుంటూ మంగళహారధులతో డప్పుల చప్పులతో అతి పవిత్రంగా నిర్వహిస్తూ గ్రామము ఏర్పడే ముందు బొడ్డు రాయి దగ్గర ఉన్న దేవత కు ప్రత్యేక పూజలు నిర్వహించి పోతరాజుల నృత్యాలచే కొరడా జలిపిస్తు పోతరాజులు తమ దగ్గర ఉన్న ప్రత్యేకతచే కొరడా జులిపిస్తూ వేలుతో కోడి తలను నరికి గ్రామ దేవతకు బలి ఇచ్చారు డప్పుల సప్పుల మధ్య గ్రామ పెద్దలు గ్రామంలో గల అన్ని దేవత మూర్తులకు నైవేద్యాలు సమర్పించి మేకలు కోళ్లను బలి ఇచ్చి గ్రామ దేవతకు తమ కోరికలు వివరిస్తూ ప్రకృతి మార్పు జరిగే సమయం అని గ్రామదేవతల అందరికీ పూజలు నిర్వహించి వాతావరణం లో మార్పులు వస్తున్న సమయం అని దేవతలు గ్రామాన్ని గ్రామంలో నివసిస్తున్న ప్రజల్ని అందరినీ చల్లగా చూడాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి ఎంపీపీ నల్ల సారిక హనుమంత్ రెడ్డి బొనమెత్తుకొని ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వి డి సి చైర్మన్ ఆరుగుల రాజేశ్వర్, రాము, పాము నారాయణ, దాసు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజు, నల్ల హనుమంత్ రెడ్డి, బి.ఎన్.రెడ్డి, తోట లింబాద్రి, డాక్టర్ నందు, ప్రింటింగ్ ప్రెస్ విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై అమర్చిన మూడు బాంబులు.. నిర్వీర్యం చేసిన ఆర్మీ



ఇంఫాల్: రోడ్డుపై అమర్చిన మూడు బాంబులను ఆర్మీ జవాన్లు గుర్తించారు. ఆ ప్రాంతాన్ని మూసివేశారు. అనంతరం బాంబు స్క్వాడ్‌ను రప్పించి ఆ బాంబులను నిర్వీర్యం చేశారు. అల్లర్లు, హింసాత్మక సంఘటనలతో అల్లాడిన మణిపూర్‌లో ఈ సంఘటన జరిగింది. ఇంఫాల్ తూర్పు జిల్లాలోని నోంగ్‌డామ్, ఇథమ్ గ్రామాలను కలిపే రహదారిపై ఐఈడీలను అమర్చినట్లు ఆర్మీ సిబ్బంది ఆదివారం గుర్తించారు. ఆ వెంటనే అప్రమత్తమయ్యారు. ఆ రోడ్డును మూసివేశారు. బాంబు స్క్వాడ్‌ను అక్కడకు రప్పించారు. మూడు బాంబులను నిర్వీర్యం చేశారు. కాగా, ఆర్మీ జవాన్ల రొటీన్ తనిఖీల సందర్భంగా రోడ్డుపై అమర్చిన ఐఈడీలను గుర్తించినట్లు ఆర్మీ అధికారి తెలిపారు. మాఫౌ డ్యామ్, నోంగ్‌డామ్ గ్రామానికి సమీపంలో ఈ బాంబులు ఉన్నట్లు చెప్పారు. బాంబు స్క్వాడ్ సహాయంతో రోడ్డుపై అమర్చిన ఐఈడీలను నిర్వీర్యం చేసినట్లు వివరించారు. దీంతో ప్రాణ నష్టం జరుగకుండా, స్థానికులకు గాయాలు కాకుండా నిరోధించినట్లు వెల్లడించారు.

## ఈవీఎంను ధ్వంసం చేసిన బీజేపీ అభ్యర్థి.. అరెస్ట్ చేసిన పోలీసులు



భువనేశ్వర్: ఓటు వేసే సందర్భంగా బీజేపీ అభ్యర్థి ఈవీఎంను ధ్వంసం చేశాడు. దీంతో పోలింగ్‌కు అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో బీజేపీ ఎమ్మెల్యే అయిన ఆ అభ్యర్థిపై ప్రిసైడింగ్ అధికారి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. ఒడిశాలోని ఖుర్దా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. చిలికా బీజేపీ ఎమ్మెల్యే ప్రశాంత్ జగ్‌దేవ్ ఈసారి ఖుర్దా అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి పోటీ చేశారు. బెగునియా అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని కౌనిపట్నలో ఓటరుగా ఆయన ఉన్నారు. కాగా, శనివారం ఆరో దశ పోలింగ్ సందర్భంగా ప్రశాంత్ జగ్‌దేవ్ తన భార్యతో కలిసి పోలింగ్ బూత్‌కు వెళ్లారు. ఈవీఎం మొరాయించడంతో ఓటు వేసేందుకు కొంత సమయం వేచి ఉండాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో ప్రిసైడింగ్ అధికారి, ఆయన మధ్య వాగ్వాదం జరిగింది. ఆగ్రహించిన ప్రశాంత్, టేబుల్‌పై ఉన్న ఈవీఎంను లాగడంతో అది కిందపడి పగిలింది. దీంతో పోలింగ్‌కు విఘాతం కలిగింది. మరోవైపు ఈవీఎంను ధ్వంసం చేసిన బీజేపీ ఎమ్మెల్యే, ఆ పార్టీ అభ్యర్థి ప్రశాంత్ జగ్‌దేవ్‌పై ప్రిసైడింగ్ అధికారి ఫిర్యాదు చేశారు. దీంతో ప్రజాప్రాతినిధ్య చట్టంతో పాటు ఐపీసీలోని పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రశాంత్‌ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చారు. కోర్టు జ్యుడీషియల్ కస్టడీ విధించడంతో ఖుర్దా జైలుకు ఆయనను తరలించారు.

## గుడ్ వే ఫౌండేషన్ ఆశ్రమంలో నలుగురు యువకులు అదృశ్యం

జవహర్‌నగర్, మే 26: గుడ్ వే ఫౌండేషన్ ఆశ్రమంలో నలుగురు యువకులు అదృశ్యమయ్యారు . ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి దమ్మాయిగూడలో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం..దమ్మాయిగూడలోని ఎల్ఎన్ఆర్‌కాలనీలో బోడ విజయ్‌కుమార్ గుడ్ వే ఫౌండేషన్‌ను నిర్వహిస్తున్నారు. గత 3 సంవత్సరాల నుంచి ఆశ్రమం నడిపిస్తూ మద్యం, డ్రగ్స్‌కు బానిసైన యువకులకు చికిత్సను అందిస్తున్నారు. నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన యువకులు 15 రోజుల క్రితం మహ్మద్ అలీ(21), సయ్యద్ ఖలీల్(35), 45 రోజుల క్రితం అబుబాకర్(21), 3 నెలల క్రితం అబ్రార్ అలీ(26) ఆశ్రమంలో చేరారు. ప్రతి రోజు వీరికి మద్యపానానికి దూరంగా ఉండాలని అవగాహన కల్పిస్తూ, చైతన్యం చేస్తున్నారు. ఈ నెల 24 ఆశ్రమంలో ఎవరికి చెప్పకుండా కిచెన్ నుంచి బయటకు వెళ్లిపోయి ఇంత వరకు రాలేదు. దీంతో వారి ఆచూకీ కోసం చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు ఆశ్రమ నిర్వాహకుడు విజయ్‌కుమార్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం - ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, : ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మచ్చ బొల్లారం డివిజన్ లాలాషా బస్తీ, తుర్కపల్లిలోని సమస్యలు పరిష్కరించాలని పలువురు నాయకులు ఎమ్మెల్యేని కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డ్రైనేజీ, సీసీ రోడ్లు, స్ట్రీట్ లైట్లవంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు.
అధికారులతో సర్వే చేయించి నివేదికలు ప్రభుత్వానికి అందజేస్తామని, నిధులు మంజూరైన వెంటనే అభివృద్ధిపనులను ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆతిక్‌పాషా, జావెద్, అఫ్జల్, సికిందర్, గౌసుద్దీన్, రషీద్, యాస్మిన్, ఇమ్రాన్, సాదిక్, ఆజాం, కాజాపాషా, మంద శోభన్‌బాబు, దేవా, ఈశ్వర్, వినోద్, కిట్టు, రమేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# నటరాజస్వామి ఆనందతాండవ క్షేత్రం చిదంబరం



పరమశివుడు నటరాజస్వామిగా ఆనంద తాండవం చేసిన మహాపుణ్యక్షేత్రం చిదంబరం. తమిళనాడులోని చిదంబరం పంచభూత క్షేత్రాల్లో ఒకటిగా యుగయుగాలు నుంచి ప్రసిద్ధిపొందింది. పంచభూతాల్లో ఒకటైన ఆకాశతత్వానికి నిదర్శనంగా నిలుస్తోంది. 50 ఎకరాలుగా పైగా ఉన్న సువిశాల స్థలంలో విస్తరించివున్న ఈ క్షేత్రంలో శివ, కేశవ మందిరాలు ఉండటం విశేషం. వైష్ణవులకు శ్రీరంగం ఎంత పవిత్రమో.. శైవులకు చిదంబరం అంత పవిత్రమైన మహాక్షేత్రమని పురాణ గ్రంథాలు పేర్కొంటున్నాయి. పంచభూత ఆలయాల్లోని శ్రీకాళహస్తి, కంచి, చిదంబరం ఒకే అక్షాంశంపై నిర్మితమై ఉండటం విశేషం.నటరాజస్వామి.. ఇక్కడ ఈశ్వరుడు నటరాజస్వామి రూపంలో దర్శనమిస్తాడు. నాట్యభంగిమలో ఉన్న స్వామి పాదం కింద అజ్ఞాన రాక్షసుడి రూపంలో ఉంటుంది.చేతిలో నిప్పు దుష్టశక్తులను నాశనం చేస్తుందని అర్థం. అలాగే మరో హస్తం సర్వజగత్తును పరిరక్షించేవాడని సూచిస్తుంది. ఢమరుకం జీవం పుట్టుకను సూచిస్తుంది. పరమశివుడు చిద్విలాస నాట్యాన్ని వీక్షించాలని ఆదిశేషువు ఆశిస్తాడు. అంత మహావిష్ణువు యోగ స్వరూపుడైన పతంజలి రూపాన్ని ప్రసాదించి భూమిపైకి పొమ్మని ఆజ్ఞాపించినట్టు పురాణాలు పేర్కొంటున్నాయి.

**స్థల పురాణం** 'చిత్' అంటే మనస్సు. అంబరం అంటే ఆకాశం అని అర్థం. ఎన్నో యుగాలకు ముందు పరమేశ్వరుడు ఇక్కడి తిల్లై వనాల్లో విహరించేవాడు. శివుడు భిక్షువు రూపంలో తిరుగుతుంటే మోహిని అవతారంలోని విష్ణుమూర్తి ఆయనను అనుసరిస్తాడు. పార్వతీనాథుని ప్రకాశవంతమైన తేజస్సుకు మునుల సతీమణులు ఆశ్చర్యానికి లోనవుతారు. దీంతో ఆగ్రహించిన మునులు సర్పాలను వదులుతారు. లయకారకుడైన శివుడు వాటిని మెడకు, నడుముకు కట్టుకుంటాడు. ఈ సంఘటనతో మరింత ఆగ్రహించిన మునులు ఒక రాక్షసుడిని పంపుతారు. శివుడు ఆ రాక్షసుడి వీపు మీద కాలు మోపి కదలకుండా చేస్తాడు. అనంతరం ఆనందతాండవం చేస్తాడు. దీంతో భగవంతుని నిజ స్వరూపాన్ని గ్రహించిన మునులు ఆయనను శరణు వేడుకుంటారు. చిదంబర రహస్యమంటే.. ఈ క్షేత్రంలో స్వామి విగ్రహం, ఆకార రహిత ఆకాశ, స్ఫటిక లింగ రూపాల్లో ఉంటారు. అయితే, విగ్రహాన్ని మాత్రమే చూడగలం గానీ ఇతర రూపాలను చూడలేము. చిత్‌సభానాయక మండపంలోని స్వామివారు ఆకాశ రూపంలో కంటికి కనిపించకుండా ఉంటారు. పురోహితులు మందిరంలోని తెరను తొలగించి హారతిని ఇస్తారు. భగవంతుడు ఆదియును అంతమును లేనివాడు అనేందుకు ఇంతకన్నా నిదర్శనం ఉండబోదు. మన అజ్ఞానాన్ని తొలగించుకొని భగవంతున్ని సన్నిధిని వీక్షించడంతో దివ్యానుభూతి కలుగుతుంది.

**గోవిందరాజస్వామి సన్నిధి :** ఆలయ ప్రాంగణంలోనే శ్రీ గోవిందరాజస్వామి మందిరం ఉంది. శివ,కేశవ మందిరాలు ఒకే ప్రాంగణంలో ఉండటం అరుదైన విశేషం. హరి, హరులకు ఎలాంటి భేదాలు లేవని ఈ క్షేత్రం నిరూపిస్తోంది. 108 దివ్యదేశాల్లో ఒకటిగా గోవిందరాజస్వామి ఆలయాన్ని పేర్కొంటారు. కులశేఖర ఆళ్వారు తన రచనల్లో ఈ ఆలయాన్ని ప్రస్తావించారు. మానవదేహానికి ప్రతీక.. ఆలయం మానవ దేహానికి ప్రతీకగా ఉంటుందని పెద్దలు చెబుతారు. నమఃశివాయ మంత్రంలో 21,600 బంగారు పలకలను వినియోగించారు. ఒక మనిషి ప్రతిరోజూ తీసుకునే శ్వాస ప్రక్రియతో ఈ సంఖ్య సరిపోతుంది. అలాగే చిత్‌సభ (పొన్నాంబలం)లో 72 వేల మేకులు వాడారు. ఇది మన దేహంలోని నరాల సంఖ్య అని చెప్పవచ్చు. ఇలా అనేక విశేషాల సమాహారంతో కూడిన చిదంబర క్షేత్ర సందర్శన మనకు మంచి ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగిస్తుంది.

**ఎలా చేరుకోవాలంటే..** తమిళనాడులోని కడలూర్ జిల్లాలో చిదంబరం ఉంది. చెన్నై, ఎగ్మూర్-తంజావూర్ రైలు మార్గంలో చిదంబరం చేరుకోవచ్చు. పుదుచ్చేరి విమానాశ్రయంలో దిగి ప్రైవేటు వాహనాల ద్వారా చిదంబరం వెళ్లొచ్చు. దేశంలోని పలు నగరాల నుంచి రోడ్డు మార్గం ద్వారా ఈ క్షేత్రానికి చేరుకునే సదుపాయముంది.

# అంతుచిక్కని వైజ్ఞానిక అద్భుతమే అంతరిక్షం

**(4 - 10 అక్టోబర్ "ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు" సందర్భంగా)**

అంతర్జాతీయంగా ప్రపంచదేశాల్లో శాస్త్రసాంకేతిక నవవిప్లవ ఫలాలు సగటు మానవుని జీవితంతో ఊహించ లేనంత మార్పును తెచ్చాయి. విశ్వమానవాళి సంక్షేమానికి, సులభతర జీవన విధానానికి శాస్త్ర పరిశోధనలు ఊతం ఇస్తూనే ఉన్నాయి. అరచేతిలో స్మార్ట్ ఫోన్ వైకుంఠం వెలసి, విశ్వాన్ని కుగ్రామం చేసింది. ప్రయోగశాల నుండి ఖగోళం దాకా, వంటింటి నుంచి గ్రహాల దాకా మానవుడు సృజించని తావు లేదు, అర్థచేసుకోని అంశం లేదు. భూగ్రహాన్ని అర్థం చేసుకోవడానికి అంతరిక్షం నుంచి పరిశోధనలు కావాలి. అనంత అంతరిక్షంలో లెక్కకు మించిన నక్షత్రాలు, గ్రహాలు, ఉపగ్రహాలు లాంటి అతిభారీ ఆకారాలు ఉన్నాయి. అంతరిక్షంలోని పాలపుంతలోగల సూర్యమండలంలో భానుడు కేంద్రంగా నవ గ్రహాలు, సహజ ఉపగ్రహాలు ఉన్నాయి. అనేక గ్రహాలలో భూగ్రహం మాత్రమే జీవ మనుగడకు అనుకూలంగా ఉందని మన నమ్మకం. అంతరిక్షంలో విహరించి గ్రహాలను, ఉపగ్రహాలను శోధించేందుకు మరియు భూగ్రహ రహస్యాల గుట్టు విప్పేందుకు ఆధునిక అంతరిక్ష ప్రయోగాలు ముమ్మరంగా జరుతూనే ఉన్నాయి. అంతరిక్ష అంతు చూడడం, మానవాళి జీవనశైలిలో సకారాత్మక మార్పులు తేవడానికి ప్రపంచ దేశాలు అంతరిక్ష ప్రయోగాలకు అతి ప్రాధాన్యతలను ఇస్తున్నాయి. ఈ క్రమంలోనే ప్రతి ఏటా అక్టోబర్ 04 నుండి 10 వరకు విశ్వవ్యాప్తంగా "ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల"ను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. 06 డిసెంబర్ 1999న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీసుకున్న తీర్మానం ప్రకారం ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను సభ్యదేశాలు నిర్వహిస్తున్నాయి. ప్రపంచ అంతరిక్ష చరిత్రలో 04 అక్టోబర్ 1957న ప్రథమ మానవ నిర్మిత భూ ఉపగ్రహం (ఎర్త్ శాటలైట్), స్పుత్నిక్-1ను అంతరిక్షంలోకి ప్రయోగించగా, 10 అక్టోబర్ 1967న బాహ్య అంతరిక్ష ఒప్పందం(అవుటర్ స్పేస్ ట్రీటి)లో సంతకాలు చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఈ వారోత్సవాలలో ఐరాస సభ్యదేశాలకు చెందిన విద్యాలయాలు, ప్రభుత్వ వేదికలు, అంతరిక్ష సంస్థలు, ప్రదర్శనశాలలు, ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తూ, సామాన్యులకు అంతరిక్ష పరిశోధనలు మరియు రహస్యాలను వివరించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ఏడాది 'ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు-2020' నినాదంగా "ఉపగ్రహాలు జీవితాలను మెరుగుపరుస్తాయి (శాటెలైట్స్ ఇంప్రూవ్ లైఫ్)" తీసుకున్నారు. సామాన్య ప్రజానీకంలో అంతరిక్ష పరిజ్ఞానాన్ని పెంచడం, అంతరిక్షశాస్త్రం పట్ల ఆసక్తిని కలిగించడం, అంతరిక్ష పరిశోధనలతో మానవాళి సుస్థిరాభివృద్ధి, అంతరిక్ష శాస్త్రజ్ఞుల సేవలు గుర్తించడం, యువతను వైజ్ఞానిక, సాంకేతిక, ఇంజనీరింగ్ మరియు గణితశాస్త్రాల వైపు దృష్టి మరల్చడం మరియు అంతరిక్ష పరిశోధనలలో ప్రపంచదేశాలను సమన్వయ పరచడం లాంటి అంశాలను చేపడతారు. గత ఆరు దశాబ్దాలుగా పలు అంతరిక్ష సంస్థలు కృత్రిమ ఉపగ్రహాలను ప్రయోగిస్తూ, పరిశోధిస్తూ, సాంకేతిక ఫలాలను సకల మానవాళి సౌభాగ్య సన్నిధికి చేర్చడంలో అనేక మైలు రాళ్ళు దాటుతూ వస్తున్నది. మన అంతరిక్ష పరిశోధనల పుణ్యాన వాతావరణ హెచ్చరికలు, టివిలో ప్రత్యక్ష ప్రసారాలు, స్మార్ట్ ఫోన్ విప్లవాలు, జిపియస్ టెక్నాలజీ లాంటి అద్భుతాలు సుసాధ్యం అయ్యాయి. నీల్ ఆర్మ్ స్ట్రాంగ్ మొదటిసారి (20 జూలై 1969న) ఇంద్రమండలంపై అడుగిడి అర్థశతాబ్దం దాటింది. సూక్ష్మ, చిన్న మరియు 10 సెంటీమీటర్ల ఘనాకారం ఉపగ్రహాలను చవకగా ప్రయోగించే స్థాయికి చేరాం. రిమోట్ సెన్సింగ్, గురుత్వాకర్షణ, పర్యావరణ పరిజ్ఞానం, అంతరిక్ష శాస్త్రం, గ్రహవ్యవస్థ, ఆస్ట్రానమీ, మెటీరియల్ సైన్స్, జీవశాస్త్రం, రసాయనశాస్త్రం, భౌతికశాస్త్ర రంగాల్లో విప్లవాత్మక అంతరిక్ష పరిశోధనలు జరుగుతున్నాయి. ఐఓటి మరియు ఎంబెడెడ్ వెబ్ టెక్నాలజీ, కెమెరా సెన్సార్స్, జిపియస్, కమ్యూనికేషన్ మరియు ఇంటర్నెట్ లాంటి ఆధునిక విప్లవానికి అంతరిక్ష పరిశోధనలే పునాదులు వేశాయి. ఇండియా అంతరిక్ష చరిత్రలో 1969లో తొలి అడుగుగా స్వయంప్రతిపత్తి గల "భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ, ఇస్రో"ను నెలకొల్పడం జరిగింది. ప్రతిష్టాత్మక ఇస్రో నేతృత్వంలో ఉపగ్రహాల రూపకల్పన, అభివృద్ధి, అసెంబ్లింగ్ మరియు ప్రయోగించడం జరుగుతోంది. అంతరిక్ష ఉపగ్రహ ప్రయోగ వాహనాలను తయారుచేయడం, శ్రీహరికోట ఉపగ్రహ ప్రయోగ కేంద్రం నుండి అంతరిక్ష కక్ష్యలోకి చేర్చడం తేలికైంది. ఇస్రో ప్రధాన కార్యాలయం బెంగళూరులో, అంతరిక్ష ఉనువర్తన కేంద్రం అహమ్మదాబాద్, విక్రం సారాబాయ్ అంతరిక్ష కేంద్రం తిరువనంతపురం, సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం శ్రీరరికోట, మాస్టర్ కంట్రోల్ ఫెసిలిటీ హసన్, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ హైదరాబాద్? లాంటి ప్రపంచ ప్రఖ్యాత అంతరిక్ష పరిశోధనా కేంద్రాలు ఇస్రో సొంతం కావడం మనందరికీ గర్వకారణం. 1975లో రష్యా నుండి ఇస్రో ప్రయోగించిన మొదటి భారత ఉపగ్రహం ఆర్యభట్టా, 1980 భారత్ స్వతంత్రంగా ప్రయోగించిన రోహిణి, ఇన్సాట్, జీసాట్, పియస్‌యల్‌వి, జియస్‌యల్‌వి వరకు అనేక మైలు రాళ్ళు విజయవంతంగా దాటుతూ వస్తోంది. చంద్రయాన్-1 మరియు చంద్రయాన్-2ల ద్వారా చంద్రమండలం చేరడం, మార్స్ ఆర్బిటర్ మిషన్ మరియు 2021లో కక్షలోకి వ్యోమగామిని పంపే లక్ష్యాలను ఇస్రో పెట్టుకుంది. అనంత అంతరిక్షంలో దాగి ఉన్న విశ్వాంతరాళ రహస్యాలను బయటకు తీసి, ప్రపంచ మానవాళి సుఖ సౌభాగ్యాలకు పూల బాటలు వేయాలనే అంతరిక్ష సంస్థల ఆశలు సఫలం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం.

# పోషకాల వాక్కాయ



పులుపూ, తీపీ కలగలిపిన వాక్కాయలు నేరుగా తిన్నా, కూరలూ రోటిపచ్చడీ చేసుకుని తీసుకున్నా ఆ రుచే వేరు. అంతేకాదు, వీటితో పోషకాలు కూడా అధికమే.వాక్కాయల్లో ఐరన్ అధికంగా లభిస్తుంది. రక్తహీనత ఉన్నవారూ గర్భిణులూ తింటే ఐరన్ లోపం దూరమవుతుంది. అలానే రక్తంలో వ్యర్థాలూ బయటకు వెళ్లిపోతాయి.వీటిలో సి-విటమిన్ సమృద్ధిగా దొరుకుతుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంతోపాటు శరీరంలో కొత్త కణజాలం వృద్ధికి తోడ్పడుతుంది. హృద్రోగాలను దూరం చేసి గుండె పనితీరును మెరుగుపరచడంలో కీలకపాత్ర పోషిస్తుంది.నాలుగైదు కాయల్ని నేరుగా లేదంటే ఉప్పుతో కలిపి తీసుకుంటే మలబద్ధకం తగ్గుతుంది. అరుగుదలా బాగుంటుంది. జీర్ణాశయం పనితీరు మెరుగవుతుంది.



మధుమేహం ఉన్నవారు తింటే రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు అదుపులోకి వస్తాయి.వాక్కాయలు దంతాలకు కూడా ఎంతో మేలు చేస్తాయి. వీటిని నమలడం వల్ల దంతాలు శుభ్రపడతాయి. చిగుళ్ల నుంచీ రక్తం కారడం తగ్గుతుంది.

**ఏడాదిలో 1400 గంటలు! :** ప్రసవమైన మొదటి ఏడాదిలో పిల్లల గురించి తల్లులు ఆందోళన పడే సమయం దాదాపు 1400 గంటలట. అమెరికాకు చెందిన ఎన్‌ఫామిల్ అనే సంస్థ 900 మంది తల్లుల్నీ, వంద మంది పిల్లల వైద్యనిపుణుల్నీ సంప్రదించి చేసిన సర్వేలో ఈ విషయం తేలింది. 1400 గంటల్లో ఈతరం తల్లులు 330 గంటలు గూగుల్‌లో పిల్లలకు సంబంధించిన రకరకాల సమస్యల గురించి వెతుకుతున్నారట. మరో 330 గంటలు తమ తల్లులకు లేదా ఇతర కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి పిల్లల గురించి తమ ఆందోళనలు పంచుకుని సలహాలు అడుగుతున్నారట. మిగతా గంటల్లో వారి ఆహారం, జీర్ణం, ఏడుపు వంటి విషయాల గురించి ఆందోళన చెందుతున్నారని ఎన్‌ఫామిల్ సంస్థ తెలిపింది.

**జుట్టు పట్టులా...** కొందరి జుట్టు బాగా పొడిబారి ఎండుగడ్డిలా మారిపోతుంది. దువ్వినప్పుడు తెగిపోయి ఇబ్బందిగా కనిపిస్తుంది. అయితే ఈ సమస్యకి ఇంట్లోనే పరిష్కారముంది. అదెలాగంటే...లి మూడు చెంచాల చొప్పున తేనె, బాదం నూనె తీసుకుని మాడుకీ, జుట్టుకీ రాసుకుని కాసేపు మర్దన చేసుకోవాలి. గంటయ్యాక తలస్నానం చేసి కండిషనర్ పెట్టుకోవాలి. తరచూ ఈ విధంగా చేస్తుంటే జుట్టుకు తేమ అంది పట్టుకుచ్చులా మారుతుంది.లి కట్ట మెంతి కూరనూ, కొన్ని మందార ఆకుల్నీ తీసుకుని మిక్సీలో పేస్టులా చేసుకోవాలి. ఈ మిశ్రమానికి గుడ్డులోని తెల్లసొన కలిపి పూతలా రాసుకుని రెండు గంటలయ్యాక కడిగేసుకోవాలి.లి పావు కప్పు కలబంద గుజ్జుకు నాలుగు చెంచాల తేనె, రెండు గుడ్లలోని తెల్ల సొన కలిపి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు రాసి షవర్ క్యాప్ పెట్టుకుని గంటయ్యాక తలస్నానం చేయాలి. రెండు వారాలకోసారి ఇలా చేస్తుంటే జుట్టుకు తేమ అందుతుంది.

లి చిక్కగా కాచిన టీ డికాక్షన్‌తో మాడునీ, జుట్టునీ మర్దన చేసి గంటయ్యాక తలస్నానం చేయాలి. వారానికోసారి ఈ విధంగా చేస్తే ఎండుగడ్డిలా మారిన జుట్టు నిగనిగలాడుతుంది.



**అలా చూస్తే ప్రమాదమే!** అదే పనిగా ఫోన్ చూస్తూ కూర్చుంటే ఊబకాయం, మధుమేహం, గుండె సమస్యలూ, క్యాన్సర్లూ వచ్చే ప్రమాదముంటుందని చెబుతున్నారు కొలంబియాలోని సిమోన్ బోలివర్ యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు. పద్దెనిమిది నుంచి ఇరవై ఏళ్ల లోపున్న వెయ్యి మంది విద్యార్థులపైన ఈ అధ్యయనం చేశారు. విద్యార్థుల్లో 43 శాతం మంది లావుగా ఉన్నట్టూ, 26 శాతం మంది ఊబకాయం బారిన పడినట్టూ వారికి రోజుకు నాలుగు నుంచి ఐదు గంటలపాటు కదలకుండా కూర్చుని ఫోన్ చూసే అలవాటు ఉన్నట్టూ గుర్తించారు. అంతేకాదు, ఫోన్ చూస్తూ ఆకలి లేకపోయినా తీపి పదార్థాలూ, శీతలపానీయాలూ, ప్రాసెస్డ్‌ఫుడ్ ఎక్కువగా తీసుకుంటున్నారట. ఆ సమయంలో ఎంత తింటున్నారో, ఏం తింటున్నారో కూడా వారికి స్పృహ ఉండట్లేదట. వీటన్నిటితోపాటు శారీరక శ్రమ కూడా ఉండకపోవడంతో బరువుపెరుగుతున్నారనీ, ఈవిధమైన జీవన శైలి దీర్ఘకాలంగా కొనసాగితే మాత్రం తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదుర్కోక తప్పదనీ చెబుతున్నారు సిమోన్ బోలివర్ యూనివర్సిటీకి చెందిన మిరారీ మాంటిల్లా అనే పరిశోధకురాలు.



# సువర్ణ శోభితం... సత్యదేవుని ఆలయం



కోరిన కోర్కెలు తీర్చే భక్త వరదుడు అన్నవరం- శ్రీ వీరవెంకట సత్యనారాయణస్వామి. 'అన్న'వరాలు ఇచ్చే స్వామిగా, భక్తుల కొంగు బంగారంగా తూర్పుగోదావరి జిల్లా అన్నవరం సత్యనారాయణస్వామి దేవస్థానం ప్రసిద్ధికెక్కింది. సత్యనారాయణస్వామికి కుడిపక్కన ఈశ్వరుడు, ఎడమ పక్కన అనంతలక్ష్మి అమ్మవారు దర్శనమిస్తారు. ఇక్కడ స్వామివారిని రెండు అంతస్తుల్లో దర్శించుకోవాల్సి ఉంటుంది. మొదటి అంతస్తులో స్వామివారి మూలస్తంభం. పాదాలు దర్శించుకొని.. మెట్లపైగా పైఅంతస్తుకు వెళితే శ్రీసత్యనారాయణస్వామి మహేశ్వరుడు.. అనంతలక్ష్మి అమ్మవారు ఒకే పీఠంపై కనువిందు చేస్తారు. ఇలా ఒకే పీఠంపై శివ-కేశవులు, అమ్మవారు కనిపించే ఆలయం మరెక్కడా లేదు!ఇక్కడ రోజూ సుప్రభాత సేవ మొదలు పలు ప్రత్యేక కార్యక్రమాలు, ఉత్సవాలు నిర్వహిస్తుంటారు. నిత్యం వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ప్రధానంగా వివాహాది శుభకార్యాలకు ఈ ఆలయం ఎంతో ప్రసిద్ధి చెందింది. కొత్తగా పెళ్ళైన దంపతులు తప్పనిసరిగా సత్యదేవ వ్రతం చేయడం తెలుగు ప్రజల సంప్రదాయ. ఈ వ్రత విశిష్టతను పురాణాల్లో సైతం వివరించారు. ఆ మేరకు ఇక్కడ రోజూ సత్యదేవ వ్రతాలు, తిరుమల తరహాలో.. నిత్య కల్యాణాలు జరుగుతుంటాయి.

**క్షేత్ర చరిత్ర/ స్థల పురాణం** తూర్పు గోదావరి జిల్లా తుని పట్టణానికి సుమారు 15 కి.మీ.ల దూరంలోని రత్నగిరి పర్వతంపై 1891-ఖర నామ సంవత్సరంలో శ్రావణ శుద్ధ విదియ రోజున ఒక అంకుడు చెట్టు కింద తాను వెలుస్తానని సమీపంలోని గోర్స దివాణం జమీందార్ రాజా ఇనుగంటి వెంకట రామరాయలకు శ్రీసత్యనారాయణస్వామి స్వయంగా కలలో కనిపించి చెప్పారని ఆలయ చరిత్ర ద్వారా తెలుస్తోంది. ఈ విషయాన్ని ఆ రాజా తమ గ్రామపెద్దలకు వివరించగా.. అంతా కలిసి స్వామి విగ్రహాల కోసం వెతికారు. కలలో చెప్పినట్లుగా అంకుడు చెట్టు వద్ద శ్రీసత్యదేవుడు అనంతలక్ష్మి అమ్మవార్ల విగ్రహాలు దొరికాయి. తాత్కాలికంగా అక్కడ పందిరి వేసి విగ్రహాలు ప్రతిష్ఠించారు. ఆ తర్వాత ప్రధానాలయం నిర్మించారు. మరోసారి జీర్ణోద్ధరణ చేసి ఇప్పుడున్న ఆలయాన్ని, రాజగోపురాన్ని నిర్మించారు.



**దర్శన వేళలు:** ఉదయం 6గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సర్వదర్శనాలు ఉంటాయి. ఈ సమయంలో భక్తులు స్వామిని దర్శించుకోవచ్చు. ఇక్కడ స్వామివారి దర్శనం అందరికీ ఉచితమే.దర్శన సమయంలో విరామం: రోజూ స్వామివారికి మహానివేదన కోసం... మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 30 నిమిషాల పాటు దర్శనాలు ఆపేస్తారు. నివేదన అనంతరం మళ్లీ కొనసాగిస్తారు.

**ప్రత్యేక పూజలు, టికెట్ల వివరాలు :** ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు శ్రీ సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహిస్తారు. సాధారణ వ్రతమైతే రూ. 150, ప్రత్యేక వ్రతమైతే రూ.300, ధ్వజస్తంభం వద్ద చేసేందుకు రూ. 700, విశిష్ట వ్రతమైతే.. రూ. 1500 చొప్పున రుసుం చెల్లించాలి వ్రతం చేయించుకునే భక్తులు కొబ్బరికాయలు, అరటిపళ్లు తీసుకొస్తే సరిపోతుంది. మిగతా పూజా సామగ్రి ప్రసాదం, స్వామివారి రూపు, పసుపు, కుంకుమ, తమలపాకులు తదితర పూజా సామగ్రిని దేవస్థానమే సమకూర్చుతుంది. వ్రతకర్తలైన భార్యాభర్తలతో పాటు వారి పిల్లల్ని అనుమతిస్తారు.

**విశేషాంశాలు..** పరిసరాల్లోని ఉపాలయాలు: కొండదిగువన ఘాట్‌రోడ్డు ప్రారంభంలో గ్రామ దేవత శ్రీ నేరేళ్లమ్మ తల్లి ఆలయం, తొలిమెట్టు వద్ద శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం, కొండపైకి వచ్చే మెట్ల మార్గం మధ్యలో వనదుర్గ అమ్మవారి ఆలయం, రత్నగిరి కొండపై క్షేత్రపాలకుడు శ్రీ సీతారామచంద్రమూర్తి ఆలయం ఉన్నాయి. అన్నింటిలో దర్శనం ఉచితం. అలాగే ఇక్కడున్న పంపా జలాశయంలో నౌకా విహారం... ఫలభా యంత్ర(సన్ డయల్) సందర్శన పర్యాటకుల్ని విశేషంగా ఆకట్టుకుంటాయి. అన్నవరం సత్యదేవుని ప్రసాదానికి విశేష ప్రాధాన్యం ఉంది. దూరప్రాంత భక్తులు ప్రత్యేకంగా ఈ ప్రసాదాన్ని భక్తిశ్రద్ధలతో తమ బంధువులు... సన్నిహితుల కోసమని తీసుకెళ్తుంటారు.

అన్నవరం శ్రీ సత్యదేవునికి నిర్వహించే నిత్యపూజల సమయాలు రోజూ తెల్లవారుజామున 4 గంటలకు సుప్రభాత సేవ 5 గంటలకు ధూపసేవ ఉదయం 7 గంటలకు బాలభోగం 7.30 గంటలకు బలిహరణ ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకూ చతుర్వేద పారాయణలు మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన సాయంత్రం 6 గంటలకు ధూపసేవ రాత్రి 7 గంటల నుంచి 8 గంటల వరకూ దర్బారు సేవ రాత్రి 8.30 గంటల నుంచి 9 గంటల వరకూ ఏకాంత సేవ పూజల్లో పాల్గొనేందుకు రుసుముల వివరాలు..

పౌర్ణమికి నిర్వహించే ప్రత్యంగిర హోమంలో పాల్గొనేందుకు రూ.558 స్వామి, అమ్మవార్ల దర్శనానంతరం ఘనాపాఠీల ఆశీర్వచనానికి రూ. 558

పవళింపుసేవలో పాల్గొనేందుకు.. రూ. 50 స్వామివారి శాశ్వత కల్యాణం(పదేళ్లు మాత్రమే) ఏటా భక్తులు కోరిన రోజున నిర్వహించేందుకు రూ. 10వేలు శ్రీ స్వామివారి వ్రతం(పదేళ్లు) ఏటా భక్తులు కోరిన రోజున నిర్వహించేందుకు రూ. 7 వేలు స్వామివారి శాశ్వత నిత్యపూజ(పదేళ్లకు) ఏటా భక్తులు కోరిన రోజున నిర్వహించేందుకు రూ. 500

**ఆలయ మూర్తులకు నిర్వహించే ఇతర సేవలు :** రోజూ ఉదయం 9.30 గంటల నుంచి 11.30 గంటల వరకూ శ్రీ స్వామివారికి నిత్యకల్యాణం జరుగుతుంది. ఇందులో పాల్గొనదల్చిన భక్తులు రూ. 1,000 రుసుం చెల్లించాలి. ఆ మేరకు దేవస్థానమే పూజాసామగ్రి సమకూరుస్తుంది. అనంతరం కల్యాణంలో పాల్గొన్న భక్తులందరికీ స్వామివారి కండువా, జాకెట్టు ముక్క, ప్రసాదం, బంగీ ప్రసాదం అందజేస్తారు.

శ్రీ స్వామివారి మూలవరులకు అభిషేకం(ప్రతి నెలా ముఖ నక్షత్రం రోజున)రూ. 3,000 టికెట్‌పై అనుమతిస్తారు. రత్నగిరిపై సప్త గోపూజ నిత్యం జరుగుతుంది. రూ. 116 రుసుం చెల్లించాలి. శ్రీ సత్యనారాయణస్వామివారి మూలవరులకు స్వర్ణపుష్పార్చన. 108 బంగారు పుష్పాలతో పూజచేసి ప్రసాదం అందిస్తారు. దీనికి రూ. 3 వేలు రుసుముగా చెల్లించాలి.


**ఉపాలయాల్లో నిర్వహించే పూజలు :** ప్రతి శుక్రవారం రత్నగిరిపై ఉన్న వనదుర్గ అమ్మవారి ఆలయంలో చండీహోమం జరుగుతుంది. ఇందులో పాల్గొనేందుకు భక్తులు ఒక్కొక్కరికి రూ. 558 చెల్లించాలి.ప్రత్యేక రోజుల్లో విశిష్ట పూజలు: చైత్రశుద్ధ పాడ్యమి పంచాంగ శ్రవణం, చైత్రశుద్ధ అష్టమి నుంచి బహుళ పాడ్యమి వరకూ శ్రీరామనవమి కల్యాణ ఉత్సవాలు జరుగుతాయి. చైత్ర బహుళ షష్టి నుంచి అమావాస్య వరకూ కనకదుర్గ అమ్మవారి బ్రహ్మోత్సవాలు, వైశాఖ శుద్ధ దశమి నుంచి బహుళ పాడ్యమి వరకూ శ్రీ సత్యదేవుని బ్రహ్మోత్సవాలు, శ్రీ నేరేళ్లమ్మ ఉత్సవాలు, శ్రీ స్వామివారి జయంతి వేడుకలు, శ్రీకృష్ణజయంతి, వినాయక చవితి నవరాత్రులు, శ్రీదేవి నవరాత్రులు, కార్తీకమాసంలో ప్రతి సోమవారం శ్రీ స్వామివారికి లక్షపత్రి పూజ చేస్తారు.

ప్రతి సోమవారం అమ్మవారికి లక్ష కుంకుమ పూజ, గిరి ప్రదక్షిణ, జ్వాలా తోరణం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు.

**వసతి, భోజన సౌకర్యం వివరాలు :** రత్నగిరిపైన.. అన్నవరంలోనూ దేవస్థానం చౌల్ట్రీలు.. కాటేజ్‌లు... సత్రాల్లో భక్తులకు వసతి కల్పిస్తారు. మొత్తం మీద సుమారు 500 గదులకు పైగా అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో రోజుకు కనిష్ఠంగా రూ. 150 నుంచి గరిష్ఠంగా రూ. 3వేల వరకూ రుసుం వసూలు చేస్తారు. వీటికి ఆన్‌లైన్ ద్వారా ముందస్తు బుకింగ్ సదుపాయం ఉంది. వీటితో పాటు పలు ప్రైవేటు.. ఆధ్యాత్మిక సంస్థల వసతిగృహాలూ భక్తులకు వసతి సౌకర్యం కల్పిస్తున్నాయి. దేవస్థానం నిత్యాన్నదాన పథకం కింద భక్తులందరికీ ఉచిత అన్నప్రసాదం అందిస్తోంది.కోల్‌కతా-చెన్నై జాతీయ రహదారిపై తుని పట్టణానికి 18 కి.మీ.ల దూరంలో.. కాకినాడ నగరానికి 45 కి.మీ.ల దూరంలో.. రాజమహేంద్రవరానికి 80 కి.మీ.ల దూరంలో.. విశాఖపట్నం నుంచి 120 కి.మీ.ల దూరంలో అన్నవరం ఉంది. అన్నవరం రైల్వేస్టేషన్ ద్వారా రైలు కనెక్టివిటీ ఉంది. విశాఖపట్నం.. రాజమండ్రి విమానాశ్రయాల ద్వారా కూడా అన్నవరం చేరవచ్చు.

దేవస్థానంలో వసతిగదులు, వ్రత, కల్యాణ టికెట్లను ఆన్‌లైన్ ద్వారా బుక్‌చేసుకోవచ్చు. వసతి గదులకు మాత్రం సాధారణ ధరకన్నా 50శాతం ఎక్కువ చెల్లించాలి. ఈ సేవలన్నింటినీ మీ-సేవ కేంద్రాల్లో బుక్‌చేసుకునే అవకాశముంది. మరిన్ని వివరాలకు... ఫోన్ 08868-238163 నంబర్లలో దేవస్థానం అధికారులను సంప్రదించవచ్చు.





# పూలను వండుదాం..





క్యాలీ ఫ్లవర్ పువ్వులు వెన్నముద్దల్లా ఉంటాయి. సరిగ్గా వండితే గొంతులోకి రుచిగా జారుతాయి. తెలుగువారి వంట గదుల్లోకి లేటుగా వచ్చినా లేటెస్ట్ రెసిపీతో ఎప్పటికప్పుడు తన రుచిని చాటుకుంటూనే ఉంది ఈ పువ్వు. ఫైబర్ ఎక్కువగా ఉండే క్యాలీ ఫ్?వర్ ఆరోగ్య ప్రియుల పట్టికలో మొదటి వరుసలో ఉండాలి. ఈ ఫ్లవర్ ఫ్లేవర్స్‌ని ఎంజాయ్ చేయండి.

**పాప్‌కార్న్ క్యాలీఫ్లవర్ :** కావలసినవి: పంచదార– 4 టీ స్పూన్లుబీ ఉప్పు – టీ స్పూనుబీ కారం – టీ స్పూనుబీ పసుపు – టీ స్పూనుబీ ఉల్లి పొడి – అర టీ స్పూనుబీ వెల్లుల్లి పొడి – అర టీ స్పూనుబీ క్యాలీఫ్లవర్ – చిన్న పువ్వుబీ కుకింగ్ స్ప్రే – తగినంతబీ (ఇందులో పదార్థాలు సూపర్ మార్కెట్లలో కాని బేకరీలలో కాని దొరుకుతాయి).

**తయారీ:**ముందుగా అవెన్‌ను 400 డిగ్రీల ఫారెన్‌హీట్ దగ్గర వేడి చేసుకోవాలి బేకింగ్ షీట్ మీద అల్యూమినియం ఫాయిల్ వేయాలి ఒక పాత్రలో పంచదార, ఉప్పు, కారం, పసుపు, ఉల్లి పొడి, వెల్లుల్లి పొడి వేసి బాగా కలపాలి క్యాలీఫ్లవర్‌ను చిన్న చిన్న ముక్కలుగా తరిగి వేడి నీళ్లలో శుభ్రంగా కడిగి తడిపోయే వరకు నీడలో ఆరబెట్టాలి బేకింగ్ షీట్ మీద క్యాలీ ఫ్లవర్ తరుగు పల్చగా పరవాలి కుకింగ్ స్ప్రేను



అన్నిటి మీద తేలికగా స్ప్రే చేయాలి కలిపి ఉంచుకున్న మసాలాను వీటి మీద చల్లాలి సుమారు 30 నిమిషాలు అవెన్‌లో ఉంచి తీసి వేడివేడిగా అందించాలి.

**ఆలూ గోబీ :** కావలసినవి: నూనె – టేబుల్ స్పూనుబీ జీలకర్ర – టీ స్పూనుబీ వెల్లుల్లి రేకలు – 4బీ అల్లం తురుము – టీ స్పూనుబీ బంగాళ దుంపలు –2 (ఉడికించి తొక్క తీసి, పెద్ద పెద్దబీ ముక్కలుగా కట్ చేయాలి)బీ పసుపు – అర టీ స్పూనుబీ మిరప కారం – అర టీ స్పూనుబీ జీలకర్ర పొడి – టీ స్పూనుబీ కరివేపాకు – 2 రెమ్మలుబీ ఉప్పు – తగినంతబీ క్యాలీఫ్లవర్ – చిన్నది (1)బీ కొత్తిమీర తరుగు – టీ స్పూను.

**తయారీ:** బాణలిలో నూనె వేడయ్యాక జీలకర్ర, వెల్లుల్లి రెబ్బలు, అల్లం తురుము వేసి వేయించాలి బంగాళ దుంప ముక్కలు వేసి బాగా కలపాలి పసుపు, కారం, జీలకర్ర, గరం మసాలా, ఉప్పు, కరివేపాకు, ఆరేడు నిమిషాలు మధ్యమధ్యలో కలుపుతుండాలి

క్యాలీ ఫ్లవర్, కొత్తిమీర తరుగు జత చేసి బాగా కలపాలి మూత పెట్టి పది నిమిషాలు ఉడికించి దింపేయాలి.

**క్యాలీఫ్లవర్ ఆవకాయ** కావలసినవి: క్యాలీఫ్లవర్ తరుగు – మూడు కప్పులుబీ ఆవాలు – ఒకటిన్నర టీ స్పూన్లుబీ మెంతులు – అర టేబుల్ స్పూనుబీ నిమ్మరసం – 2 టేబుల్ స్పూన్లుబీ కారం – 100 గ్రా.బీ నువ్వుపప్పు నూనె – పావు కేజీబీ పసుపు – పావు టీ స్పూనుబీ ఉప్పు – తగినంతబీ వెల్లుల్లి రెబ్బలు – 10.

**తయారీ:**ముందుగా క్యాలీఫ్లవర్‌ను శుభ్రంగా కడగాలి ఉప్పు జత చేసిన నీళ్లు గోరు వెచ్చని నీళ్లలో క్యాలీఫ్లవర్ తరుగును సుమారు పది నిమిషాలు ఉంచాక, నీళ్లను వడకట్టాలి తడి పూర్తిగా పోయేవరకు క్యాలీఫ్లవర్‌ను నీడలో ఆరబెట్టాలి బాణలిలో నూనె పోసి కాగాక,



క్యాలీఫ్లవర్ తరుగు వేసి సన్న మంట మీద సుమారు ఐదు నిమిషాలు వేయించి, నూనె తీసి పక్కన ఉంచాలి (నూనెలోనే ఉంచితే ముక్కలు మెత్తబడిపోతాయి)

బాణలిలో నూనె లేకుండా మెంతులు వేయించి, చల్లారాక పొడి చేసి పక్కన ఉంచుకోవాలి ఆవాలను ఎండబెట్టి, మిక్సీలో వేసి మెత్తగా పొడి



చేయాలి పెద్ద పాత్రలో క్యాలీఫ్లవర్ ముక్కలు, పక్కన ఉంచిన నూనె వేసి కలపాలి ఆవ పొడి,



మెంతి పొడి, కారం, ఉప్పు, పసుపు, మెత్తగా చేసిన వెల్లుల్లి వేసి బాగా కలపాలి నిమ్మరసం వేసి మరోమారు కలపాలి తడి లేని జాడీలో నిల్వ చేసుకోవాలి (ఫ్రిజ్‌లోఉంచితే నెల రోజుల వరకు నిల్వ ఉంటుంది విడిగా ఉంచితే 15 రోజులు మాత్రమే నిల్వ ఉంటుంది)

వేడివేడి అన్నంలో, కమ్మటి నెయ్యితో క్యాలీఫ్లవర్ ఆవకాయ అందిస్తే రుచిగా ఉంటుంది.

**ఉల్లిపాయ క్యాలీఫ్లవర్ సూప్** కావలసినవి: రౌండ్ బ్రెడ్ – 1 స్లైసుబీ వెన్న – 2 టేబుల్ స్పూన్లు (కరిగించాలి) సూప్ కోసంబీ ఉల్లి తరుగు – కప్పుబీ క్యాలీఫ్లవర్ తరుగు – కప్పుబీ వెల్లుల్లి రెబ్బలు –2 (సన్నగా తరగాలి)బీ బటర్ లేదా ఆలివ్ ఆయిల్ – 2 టేబుల్ స్పూన్లుబీ మైదా పిండి – టేబుల్ స్పూనుబీ ఉడికించిన కూరగాయల నీళ్లు (వెజిటబుల్ స్టాక్) – 2 కప్పులుబీ పాలు– కప్పు (చిక్కటివి)బీ కుంకుమ పువ్వు – చిటికెడుబీ ఉప్పు – తగినంతబీ మిరియాల పొడి – 2 టీ స్పూన్లు.

**బ్రెడ్ బౌల్ తయారీ:** బ్రెడ్ పై భాగంలో గుండ్రంగా కట్ చేసి బౌల్ మాదిరి చేసుకోవాలి

కరిగించిన బటర్‌ను బ్రెడ్ లోపలి భాగమంతా పూతలా పూయాలి అవెన్‌ను 350 డిగ్రీల దగ్గర ప్రీహీట్ చేసి, బ్రెడ్ బౌల్స్‌ను సుమారు 20 నిమిషాలు బేక్ చేయాలి.



సూప్ తయారీ: పాన్‌లో బటర్ లేదా ఆలివ్ ఆయిల్‌ను వేడి చేసి వెల్లుల్లి రెబ్బలు వేసి కొద్ది సేపు వేయించాలిఉల్లి తరుగు, క్యాలీఫ్లవర్ తరుగు జత చేసి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించాలి మైదా పిండి వేసి బాగా కలపాలి వెజిటబుల్ స్టాక్ జత చేసి బాగా కలపాలి పాలలో కలిపిన కుంకుమ పువ్వు, ఉప్పు, మిరియాల పొడి వేసి బాగా కలిపి, మరిగాక సన్నని మంట మీద సుమారు పది నిమిషాలు ఉంచితే సూప్ బాగా చిక్కబడుతుంది సూప్‌ను బ్రెడ్ బౌల్స్‌లో వేసి వేడివేడిగా అందించాలి. (బ్రెడ్ బౌల్స్ అవసరం లేదనుకుంటే, మామూలు పాత్రలో సూప్ సర్వ్ చేసుకోవచ్చు).

**క్యాలీఫ్లవర్ పరాఠా** కావలసినవి: క్యాలీఫ్లవర్ – చిన్నది (1)బీ పచ్చి మిర్చి ముద్ద – టీ స్పూనుబీ ధనియాల పొడి – టీ స్పూనుబీ ఉప్పు –తగినంతబీ నూనె –తగినంతబీ గోధుమపిండి – 3 కప్పులు.

**తయారీ:**ముందుగా క్యాలీఫ్లవర్‌ను చిన్నచిన్న ముక్కలుగా కట్‌చేసి, గోరువెచ్చని నీటిలో పది నిమిషాలు ఉంచి తీసేయాలి తగినన్ని నీళ్లు, ఉప్పు జత చేసి మెత్తగా ఉడికించాలి

పెద్ద పాత్రలో గోధుమ పిండి, ఉడికించిన క్యాలీఫ్లవర్, పచ్చి మిర్చి ముద్ద, ధనియాల పొడి, ఉప్పు వేసి చపాతీలా కలపాలి (అవసరమనుకుంటేనే నీళ్లు జత చేయాలి) పెద్ద నిమ్మకాయ పరిమాణంలో ఉండలు చేసి పక్కన ఉంచాలి ఒక్కో ఉండను పరాఠాలా జాగ్రత్తగా ఒత్తి, పెనం మీద వేసి రెండు వైపులా నూనె వేసి కాల్చాలి కుర్మాతో కాని, పెరుగుతో కాని తింటే రుచిగా ఉంటాయి.

**క్యాలీ ఫ్లవర్ 65 :** కావలసినవి: క్యాలీఫ్లవర్ – 1 (మీడియం సైజుది)బీ కరివేపాకు – 3 రెమ్మలుబీ మైదా పిండి – 2 టేబుల్ స్పూన్లుబీ బియ్యప్పిండి – 1 టేబుల్ స్పూనుబీ కార్న్ ఫ్లోర్ – 1 టేబుల్ స్పూనుబీ మిరప కారం – 2 టీ స్పూన్లుబీ గరం మసాలా – ఒక టీ స్పూనుబీ ఉప్పు – తగినంతబీ పసుపు – పావు టీ స్పూనుబీ అల్లం వెల్లుల్లి ముద్ద – రెండు టీ స్పూన్లుబీ నూనె – వేయించటానికి తగినంత.

**తయారీ:** ఒక పాత్రలో మైదా పిండి, బియ్యప్పిండి, కార్న్ ఫ్లోర్, మిరప కారం, గరం మసాలా, ఉప్పు, అల్లం వెల్లుల్లి ముద్ద వేసి కొద్దిగా నీళ్లు జత చేసి కలపాలి క్యాలీఫ్లవర్‌ను శుభ్రం చేసి, చిన్న చిన్న ఫ్లవర్స్‌లా వచ్చేలా విడదీయాలి ఒక పాత్రలో నీళ్లు, పసుపు, కొద్దిగా ఉప్పు వేసి స్టౌ మీద ఉంచి కొద్దిగా వేడయ్యాక, విడదీసిన క్యాలీఫ్లవర్‌ను అందులో వేసి కొద్దిసేపు ఉడికించి తీసేసి, కలిపి ఉంచుకున్న పిండి మిశ్రమానికి జత చేయాలి స్టౌ మీద బాణలిలో నూనె కాగాక, కొద్దికొద్దిగా తీసుకుంటూ నూనెలో వేసి బాగా వేగాక, పేపర్ టవల్ మీదకు తీసుకోవాలి కరివేపాకుతో అలంకరించి వేడివేడిగా సర్వ్ చేయాలి˘అన్నం, చపాతీలలోకి మాత్రమే కాదు, స్నాక్‌లా తిన్నా కూడా రుచిగా ఉంటుంది.

**క్యాలీ ఫ్లవర్ బోండా** కావలసినవి: క్యాలీ ఫ్లవర్ – అర కేజీ (చిన్న చిన్న పువ్వులుగా విడదీసుకోవాలి)బీ సెనగ పిండి – పావు కేజీబీ బియ్యప్పిండి – 50 గ్రా.బీ పచ్చి మిర్చి – 7బీ మిరప కారం – అర టీ స్పూనుబీ ఉప్పు – తగినంతబీ నూనె – 2 టేబుల్ స్పూన్లు (పిండి కలుపుకోవటానికి)బీ జీలకర్ర – అర టీ స్పూనుబీ కొత్తిమీర తరుగు – 2 టేబుల్ స్పూన్లుబీ బేకింగ్ సోడా – పావు టీ స్పూనుబీ నీళ్లు – తగినన్నిబీ నూనె – వేయించడానికి తగినంత.

**తయారీ:** పచ్చి మిరపకాయలను శుభ్రంగా కడిగి మిక్సీలో వేసుకుని మెత్తగా చేసుకోవాలి˘జీలకర్ర జత చేసి మరోమారు మిక్సీ పట్టి, ఒక ప్లేటులోకి



తీసుకోవాలి క్యాలీఫ్లవర్ తరుగును ఉప్పు వేసిన గోరు వెచ్చని నీళ్లలో శుభ్రంగా కడిగి, మంచినీళు జత చేసి, స్టౌ మీద ఉంచి, కొద్దిగా ఉడికించాలి ఒక పాత్రలో సెనగ పిండి, బియ్యప్పిండి, ఉప్పు వేసి బాగా కలపాలి నూనె జత చేసి మరోమారు ఉండలు లేకుండా బాగా కలపాలి తగినన్ని నీళ్లు జత చేసి బజ్జీల పిండిలా కలుపుకోవాలి మిరప కారం, పచ్చిమిర్చి ం జీలకర్ర మిశ్రమం జత చేసి మరోమారు కలపాలి చివరగా కొత్తిమీర జత చేసి మరోమారు కలిపి, మూత పెట్టి, అరగంటసేపు పక్కన ఉంచాలి స్టౌ మీద బాణలిలో నూనె వేసి కాగనివ్వాలి˘కలిపి ఉంచుకున్న పిండికి బేకింగ్ సోడా జత చేయాలి

కొద్దిగా ఉడికించుకున్న క్యాలీఫ్లవర్ ముక్కలను బొండాల మాదిరిగా పిండిలో ముంచుతూ నూనెలో వేయాలి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించి, పేపర్ టవల్ మీదకు తీసుకోవాలి సాస్, కెచప్, చట్నీలతో సర్వ్ చేయాలి.(నూనెలో వేయించినవి తిన్న తరవాత మజ్జిగ తాగితే మంచిది. నూనె పదార్థాలకు మజ్జిగ విరుగుడుగా పనిచేస్తుంది)

**గోబీ మంచూరియా :** కావలసినవి: క్యాలీఫ్లవర్ – 1బీ మైదా పిండి – కప్పుబీ కార్న్ ఫ్లోర్ – కప్పుబీ పచ్చి మిర్చి – 6బీ అల్లం తురుము – టీ స్పూనుబీ వెల్లుల్లి ముద్ద – టీ స్పూనుబీ ఉప్పు – తగినంతబీ ఉల్లి తరుగు – కప్పుబీ ఉడికించిన బఠాణీ – కప్పుబీ సోయా సాస్ – టీ స్పూనుబీ అజినమోటో– అర టీ స్పూనుబీ నూనె– డీప్ ఫ్రైకి సరిపడాబీ ఉల్లికాడల తరుగు – పావు కప్పు.

**తయారీ:** ముందుగా క్యాలీఫ్లవర్‌ను శుభ్రంగా నీళ్లతో కడిగి చిన్నచిన్న ముక్కలుగా కట్ చేసి కొద్దిగా ఉడికించాలి మిక్సీలో పచ్చిమిర్చి, అల్లం, వెల్లుల్లి వేసి మెత్తగా చేయాలి



పెద్ద పాత్రలో క్యాలీ ఫ్లవర్ తరుగు, అల్లం వెల్లుల్లి పచ్చిమిర్చి ముద్ద, ఉడికించిన బఠాణీ, ఉల్లి తరుగు, ఉప్పు వేసి బాగా కలపాలి

కార్న్‌ఫ్లోర్, మైదా పిండి వేసి పకోడీల పిండిలా కలపాలి (నీళ్లు పోయకూడదు)

బాణలిలో నూనె కాగాక క్యాలీఫ్లవర్ మిశ్రమాన్ని చిన్న చిన్న మంచూరియాలుగా వేసి దోరగా వేయించి కిచెన్ న్యాప్‌కిన్ మీదకు తీసుకోవాలి వేరొక బాణలిలో కొద్దిగా నూనె వేసి కాగాక వెల్లుల్లి రెబ్బలు, అల్లం తురుము, పచ్చి మిర్చి తరుగు, ఉల్లి కాడల తరుగు వేసి వేయించాలి తయారైన మంచూరియాలను వేసి అన్నీ కలిసేలా కలుపుతుండాలి

చిన్న గిన్నెలో కొద్దిగా కార్న్‌ఫ్లోర్, తగినన్ని నీళ్లు వేసి పల్చగా పిండి కలిపి, బాణలిలోని మంచూరియాల మీద వేసి కలపాలి సోయాసాస్, అజినమోటో వేసి మరోమారు కలిపి రెండు నిమిషాలలో దింపేసి, టొమాటో సాస్‌తో సర్వ్‌చేయాలి.



# అజర్‌బైజాన్ - అర్మేనియా సంఘర్షణ

## 3వ ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందా....!

1988లో రష్యా విడిపోయిన తరువాత ఏర్పడిన రెండు స్వతంత్ర దేశాలైన అజర్‌బైజాన్ మరియు అర్మేనియా (ఆర్ట్సాక్ రిపబ్లిక్‌తో కలిసి)ల మధ్య వివాదాస్పద 'నగోర్నో – కరాబఖ్' సరిహద్దుల్లో ఆనాడు ప్రారంభమైన భీకర సైనిక సంఘర్షణ నేటి వరకు జరుగుతూనే ఉన్నది. ప్రస్తుతం అజర్‌బైజాన్ (దేశ జనాభా ఒక కోటి) పక్షాన టర్కీ, సిరియన్ ఆర్మీ, ఇరాన్ మరియు ఇజ్రాయిల్ దేశాలు అండగా నిలిచాయి. అదే విధంగా అర్మేనియా (దేశ జనాభా 3 లక్షలు) పక్షాన రష్యా మరియు సిరియన్ అర్మేనియన్లు అండగా ఉన్నారు. దీర్ఘకాలంగా రెండు దేశాల మధ్య సరిహద్దు వివాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఇటీవల 27 సెప్టెంబర్ 2020 నుండి తీవ్ర ఘర్షణ మరోసారి నగోర్నా – కరాబఖ్ సరిహద్దు వద్ద ప్రారంభమైంది. యుద్ధ వాతావరణం తీవ్రరూపం దాల్చగా రెండు పక్షాలు వారి వారి దేశాల్లో మార్షల్ చట్టం అమలు చేస్తూ కర్ఫ్యూ విధించడం సంఘర్షణ తీవ్రతను తెలియజేస్తున్నాయి. ఈ విషమ పరిస్థితిని గమనిస్తున్న ఐక్యరాజ్యసమితి రెండు దేశాలు సంఘర్షణ మార్గాన్ని వీడి, చర్చలను జరుపాలని సూచిస్తున్నది. నేడు అర్మేనియాలో 65,000 సైనికబలం మరియు అజర్‌బైగాన్‌లో 66,950 సైనికబలం ఉన్నది. 1988 నుండి నేటి వరకు ఇరుపక్షాలలో కలుపుకొని 40,000 వరకు ప్రాణ నష్టం జరగడం విచారకరం. ఈ తీవ్ర సంఘర్షణ వెనుక రష్యా – టర్కీ మరియు ఇరాన్ – ఇజ్రాయిల్‌ల మధ్యగల విభేధాల హస్తం కూడా ఉన్నదని అర్థం అవుతోంది. ఈ భీకర పోరులో రెండు దేశాలు అపార సైనిక నష్టాలను చవిచూచాయని తేలుతోంది. జూన్ 2020 నుండి రెండు పక్షాల మధ్య తీవ్ర యుద్ధం జరుగుతూ, అపార నష్టాలను మిగులుస్తోంది. ఇరు పక్షాలు హెవీ ఆర్టిలరీ, ఆర్మర్డ్ వార్‌ఫేర్, యుద్ధ ట్యాంకులు మరియు డ్రోన్ వార్‌ఫేర్‌లకు సర్వసన్నద్ధంగా ఉంచారని తెలుస్తున్నది. 27 సెప్టెంబర్ నుండి నేటి వరకు (04,అక్టోబర్) అజర్‌బైజాన్ మరియు అర్మేనియా పక్షం మధ్య భీకర పోరు జరుగుతూనే ఉంది. ఈ పోరులో అజర్‌బైగాన్ పక్షాన 2,290 మంది సైనికులు అమరత్వం పొందగా, 21 సాధారణ పౌరులు మరణించగా, 3,600 మంది గాయపడ్డారని అంచనా. దీనికి తోడుగా 247 యుద్ధ ట్యాంకులు, 13 యుద్ధ హెలీకాప్టర్లు, 11 ఎయర్ క్రాఫ్టులు, 39 ఆర్మడ్ ఎక్విప్‌మెంట్ ధ్వంసం అయ్యాయి. అర్మేనియా పక్షాన 2,300 సైనికులు ప్రాణ త్యాగం, 14 మంది సాధారణ పౌరుల మరణాలు జరిగాయి. వీరితో పాటు 200 ట్యాంకులు, 110 మిలటరీ వాహనాలు, 228 ఆర్టిలరీ వ్యవస్థలు, 5 ఆయుధ కేంద్రాలు, 50 ఆంటీ–ట్యాంక్ వెపన్స్ మరియు 300 వాయు రక్షణ వ్యవస్థలు ధ్వంసం కావచ్చని తెలుస్తోంది. 1994 నిర్ణయం ప్రకారం కాల్పుల విరమణతో యుద్ధ వాతావరణం తాత్కాలికంగా సద్దుమనిగింది. అర్మేనియా జనాభా అధికంగా ఉన్న నగోర్నో–కరాబఖ్ సరిహద్దు ప్రాంతం అంతర్జాతీయ గుర్తింపు ప్రకారం అజర్‌బైజాన్ భూభాగమే అయినప్పటికీ ప్రస్తుతం ఆర్ట్సాక్ రిపబ్లిక్ అదీనంలో ఉన్నది. ఈ భూభాగం కోసం మూడు దశాబ్దాలుగా రెండు దేశాల మధ్య సంఘర్షణలు తరుచుగా జరుగుతూనే ఉన్నాయి. ఐరాస అంతర్జాతీయ మధ్యవర్తిత్వం కూడా సమస్యకు సరైన పరిష్కారాన్ని చూపలేక పోయింది. కాలక్రమంలో పలు మార్లు కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి 2016 మరియు జూన్ 2020ల్లో అజర్‌బైగాన్ – అర్మేనియా పక్షాల మధ్య సరిహద్దుల్లో తీవ్ర సంఘర్షణలు జరిగాయి. ఈ వివాదాలను ఆసరాగా చేసుకొని టర్కీ, సిరియా, ఇరాక్ మరియు గ్రీస్‌లు తమ స్వార్థ ప్రయోజనాలతో అగ్నికి ఆజ్యం పోస్తూనే ఉన్నాయి. అర్మేనియా దేశానికి పరోక్షంగా అమెరికా మద్దత్తు ఉందంటున్నారు.

ఈ దేశానికి ఆయుధ సరఫరా చేసే దేశాలుగా చైనా, ఇండియా, ఉక్రేన్, గ్రీస్, సెర్బియా, జోర్డన్‌లు ఉన్నాయి. అజర్‌బైగాన్‌కు ఆయుధ సరఫరా చేసిన దేశాలలో ఇజ్రాయిల్, టర్కీ, కెనడా, జెక్ రిపబ్లిక్, బెలారస్ లాంటివి ఉన్నాయి. అజర్‌బైజాన్ ముస్లిం దేశంగా మరియు అర్మేనియా క్రిస్టియన్ దేశంగా పేరును పొందాయి. పరిమాణంలో రెండు దేశాలు చాలా చిన్నవిగా కనిపించినప్పటికి, వీటి మధ్య భీకర పోరు ఇలాగే కొనసాగితే ప్రపంచ దేశాలు తటస్థ స్థితిని వీడి ఏదో ఒక పక్షం చేరాల్సి రావచ్చు.

అదే జరిగితే యుద్ధ తీవ్రత పెరుగుతూ, 3వ ప్రపంచ యుద్ధం జరిగే అవకాశం కొట్టిపారేయలేమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ సందిగ్ధ స్థితిలో అంతర్జాతీయ సమాజం, ముఖ్యంగా ఐరాస సకారాత్మక చొరవతో సరిహద్దు వివాదాలను పరిష్కరిస్తూ, విశ్వశాంతిని నెలకొల్పే ప్రయత్నాలు సఫలం చేయాలని ఆశిద్దాం.

# ముప్పు ముంగిట వన్యప్రాణులు

వన్యప్రాణులు ముప్పు ముంగిట మనుగడ సాగిస్తున్నాయి. వాటికి సహజ ఆవాసాలైన అడవులను స్వార్థపరులైన మనుషులు ఆక్రమించుకుంటూ ఉండటంతో అవి ఆవాసాన్నే కాదు, అర్ధంతరంగా ఆయువునూ కోల్పోతున్నాయి. గడచిన యాభయ్యేళ్ల కాలంలో భూమ్మీద మనుషుల జనాభా రెట్టింపును మించి పెరిగింది. ఇదే కాలంలో వన్యప్రాణుల జనాభా మూడింట రెండు వంతులకు పైగా తగ్గిపోయింది. కొన్ని జాతుల వన్యప్రాణులు పూర్తిగా కనుమరుగైపోయాయి. ఇంకొన్ని అంతరించిపోయే దశలోకి చేరుకున్నాయి. ఇదే రీతిలో వన్యప్రాణులు మరింతగా కనుమరుగైతే, పర్యావరణ సమతుల్యత దారుణంగా దెబ్బతిని, ఆ పరిస్థితి మనుషుల మనుగడకే ముప్పుగా మారే ప్రమాదం లేకపోలేదు.



వన్యప్రాణుల మనుగడకు సంబంధించి ఇటీవల విడుదలైన 'లివింగ్ ప్లానెట్ ఇండెక్స్' నివేదిక ఆందోళన కలిగించేదిగా ఉంది. వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ (డబ్ల్యూడబ్ల్యూఎఫ్) ఇంటర్నేషనల్, జువాలాజికల్ సొసైటీ ఆఫ్ లండన్ సహకారంతో 'లివింగ్ ప్లానెట్ ఇండెక్స్'%--%2020 తన నివేదికను రూపొందించింది. భూగోళంపై నివసించే సమస్త వన్యప్రాణులనూ ఇందులో లెక్కలోకి తీసుకోకపోయినా, వెన్నెముక గల 4000 వేల వన్యజంతువుల జాతులను పరిగణనలోకి తీసుకుంది. వీటి సంఖ్య 1970 నాటితో పోల్చితే 2016 నాటికి సగటున 68 శాతం మేరకు తగ్గిపోయింది. వ్యవసాయ విస్తరణ, అడవుల నరికివేత పెరగడం వల్లనే ఈ పరిస్థితి తలెత్తినట్లు 'లివింగ్ ప్లానెట్ ఇండెక్స్' వెల్లడించింది. కోట్లాది సంవత్సరాలుగా భూమిపై మనుగడ సాగిస్తున్న వన్యజీవులు కేవలం అర్ధశతాబ్ది వ్యవధిలోనే ఈ స్థాయిలో తగ్గిపోవడమంటే, ఈ పరిణామాన్ని రెప్పపాటు కాలంలో సంభవించిన మార్పుగా పరిగణించాలని డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ జనరల్ మార్కో లాంబెర్టిని అభిప్రాయపడ్డారు.

**బార్బరీ లయన్, బాక్ట్రియన్ ఒంటె**

**ఎందుకు ఈ పరిస్థితి..?** గడచిన అర్ధశతాబ్ది కాలం లోనే వన్యప్రాణుల సంఖ్య ఇంత దారుణంగా తగ్గిపోవడానికి కారణాలు చాలానే ఉన్నాయి. ఇదే కాలంలో మనుషుల జనాభా రెట్టింపును మించి పెరిగింది. మనుషుల వినిమయం అంతకు మించి పెరిగింది. డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇంటర్నేషనల్ చెబుతున్న ప్రకారం%--% భూమికి గల తన సహజ వనరుల పునరుత్పాదక శక్తితో పోలిస్తే, 1970 సంవత్సరానికి ముందు వరకు మానవుల పర్యావరణ అడుగుజాడలు తక్కువగానే ఉండేవి. అందువల్ల మనుషులు అటవీ సంపదను వాడుకుంటూ వచ్చినా, అప్పట్లో అంతగా ఇబ్బంది ఉండేది కాదు. ఇప్పుడైతే మనుషులు భూమికి గల సహజ వనరుల పునరుత్పాదన సామర్థ్యానికి మించి ఒకటిన్నర రెట్లు ఎక్కువగా సహజ వనరులను ఇష్టానుసారం వాడేసుకుంటున్నారు.

గడచిన యాభై ఏళ్లలో భారీగా పెరిగిన పరిశ్రమలు అడవులను, గడ్డిభూములను వ్యవసాయ క్షేత్రాలుగా మార్చేయడం గణనీయంగా పెరిగింది. దీనికి తోడు పరిశ్రమల నుంచి వెలువడుతున్న కాలుష్యం, తరచుగా అడవుల్లో చెలరేగుతున్న కార్చిచ్చులు వన్యప్రాణులను వేగంగా హరించేస్తున్నాయి. ప్రస్తుతం భూమిపైనున్న స్థలభాగంలో మూడోవంతు, మంచినీటి వనరుల్లో నాలుగింట మూడువంతులు కేవలం ఆహార ఉత్పాదన కోసమే వినియోగమవుతున్నాయి. మనుషులు మనుగడ సాగిస్తున్న భూమిపై ఈ పరిస్థితి ఉంటే, సముద్రాల పరిస్థితి మరీ దారుణంగా మారింది. సముద్రాల్లోని మత్స్యవనరులను మనుషులు వినియోగించుకోవాల్సిన దాని కంటే 75 శాతం అదనంగా వినియోగించుకుంటున్నారు.

**కరీబియన్ మాంక్ సీల్, టాస్మానియన్ టైగర్**

కొన్ని ప్రాంతాల్లో పరిస్థితి మరీ దారుణం భూమిపైనున్న వన్యప్రాణులు కొన్ని ప్రాంతాల్లో మరింత వేగంగా కనుమరుగైపోతున్నాయి. ముఖ్యంగా మధ్య అమెరికా, దక్షిణ అమెరికా ప్రాంతాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంటోంది. ఈ ప్రాంతాల్లో గడచిన యాభై ఏళ్లలో వన్యప్రాణుల సంఖ్య ఏకంగా 94 శాతం మేరకు తగ్గిపోయింది. ఇలాంటి పరిణామం కచ్చితంగా మన ప్రపంచంపై ప్రభావం చూపుతుందని లాంబెర్టిని హెచ్చరిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా పనిచేస్తున్న నలభై స్వచ్ఛంద సంస్థలు, విద్యా పరిశోధన సంస్థలు వేర్వేరుగా జరిపిన అధ్యయనాల్లోని సమాచారాన్ని క్రోడీకరించుకుని, 'లివింగ్ ప్లానెట్' తన నివేదికలోని సమాచారాన్ని సవరించుకుని, ఇటీవలే దానిని విడుదల చేసింది. ఈ నివేదికను 'ద నేచర్' జర్నల్ ప్రచురించింది. ఇందులో వన్యప్రాణుల పరిరక్షణ కోసం ప్రపంచ దేశాలన్నీ తక్షణమే చేపట్టవలసిన చర్యలను కూడా సూచించింది. "ఈ పరిస్థితిపై మనం తక్షణమే స్పందించాలి. జీవ వైవిధ్యం నాశనమవుతున్న వేగంతో పోల్చుకుంటే, ప్రభుత్వాలు చేపడుతున్న చర్యల వల్ల మొదలైన జీవ వైవిధ్య పునరుద్ధరణ వేగం చాలా తక్కువగా ఉంటోంది. ఇక ఏమాత్రం జాప్యం చేసినా మానవాళి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. జీవ వైవిధ్యాన్ని తిరిగి యథాస్థితికి తీసుకురావాలంటే కొన్ని దశాబ్దాల కాలం పట్టవచ్చు" అని 'లివింగ్ ప్లానెట్' అధ్యయనంలో పాల్గొన్న పరిశోధకుడు డేవిడ్ లీక్లీర్ ఆందోళన వ్యక్తం చేశారు.

**వేటాడి చంపేస్తున్నారు** అరుదైన వన్యప్రాణులను సైతం వేటగాళ్లు వేటాడి చంపేస్తున్నారు. ఇదివరకటితో పోలిస్తే, మాంసం కోసం వన్యప్రాణుల వేట గత యాభయ్యేళ్లలో గణనీయంగా పెరిగింది. సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ ఫారెస్ట్రీ రీసెర్చ్ అంచనా ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఏటా 60 లక్షల టన్నుల వన్యప్రాణుల మాంసం అక్రమ మార్కెట్లకు తరలుతోంది. కేవలం బ్రెజిల్‌లోని అమెజాన్ అడవుల నుంచి 2 వేల కోట్ల డాలర్ల (రూ.1.47 లక్షల కోట్లు) విలువ చేసే వన్యప్రాణుల మాంసం ఇతర దేశాలకు అక్రమంగా ఎగుమతి అవుతోంది. వ్యక్తిగత లగేజీల్లో దాచి ఇలా తరలిస్తుండగా పారిస్ ఎయిర్‌పోర్టులో ఏటా పట్టుబడే వన్యప్రాణుల మాంసం 260 టన్నుల వరకు ఉంటోంది. ఇక మిగిలిన అంతర్జాతీయ విమానాశ్రయాలకు, నౌకాశ్రయాలకు చేరుతున్న మాంసం ఏ పరిమాణంలో ఉంటుందో ఊహించుకోవాల్సిందే!

**ఇవి ఇప్పటికే అంతరించాయి** అడవుల నరికివేత, కార్చిచ్చులు, కాలుష్యం, వేట తదితర కారణాల వల్ల ఇప్పటికే చాలా వన్యప్రాణులు పూర్తిగా కనుమరుగై పోయాయి. గడచిన వందేళ్లలో దాదాపు 500 జాతులకు చెందిన జంతువులు, పక్షులు అంతరించిపోయాయి. గోల్డెన్ టోడ్ (బంగారు వన్నె కప్ప), రామచిలుకల జాతికి చెందిన కరోలినా పారాకీట్, కోడి జాతికి చెందిన హీత్ హెన్, కంగారు తరహా జాతికి చెందిన టాస్మానియన్ టైగర్, పెద్దపులుల్లో ఒక జాతి అయిన కాస్పియన్ టైగర్, కరీబియన్ మాంక్ సీల్, ఖడ్గమృగం జాతికి చెందిన వెస్టర్న్ బ్లాక్ రినో, పింటా ఐలాండ్ తాబేలు, సింహాల జాతిలో అరుదైన బార్బరీ లయన్, షోంబర్క్ జింకలు వంటివి గత వందేళ్లలోనే ఉనికిలో లేకుండా పోయాయి.

**క్లౌడెడ్ చిరుతపులి, పంగోలిన్** భారత్‌లో వన్యప్రాణుల పరిస్థితిగడచిన శతాబ్ద కాలంలో మన భారత్‌లో కూడా కొన్ని జంతువులు పూర్తిగా కనుమరుగైపోయాయి. వాటిలో చిరుత జాతికి చెందిన ఇండియన్ చీతా, అడవి దున్నల జాతికి చెందిన ఇండియన్ అరోక్, సుమత్రా ఖడ్గమృగాలు, శివాతెరియం (దీనిని శివుడి వాహనంగా భావించేవారు) వంటి భారీ జంతువులు సైతం అంతరించిపోయాయి. భారత్‌లో నెలకొన్న పరిస్థితులు వన్యప్రాణుల మనుగడకు నానాటికీ ప్రమాదకరంగా మారుతున్నాయి. వన్యప్రాణుల పరిరక్షణ కోసం ప్రభుత్వం 1972లో వన్యప్రాణుల పరిరక్షణ చట్టాన్ని అమలులోకి తెచ్చినా, మాంసం కోసం, జంతు శరీర భాగాల కోసం వన్యప్రాణుల వేట జరుగుతూనే ఉంది. చట్ట ప్రకారం వన్యప్రాణుల వేట, తరలింపు వంటి చర్యలను శిక్షార్హమైన నేరాలుగా పరిగణిస్తున్నా, వేటగాళ్లు వీటిని బేఖాతరు చేస్తూ, యథేచ్ఛగా వన్యప్రాణులకు ముప్పు తెచ్చిపెడుతున్నారు. జీవవైవిధ్యం గల దేశాల్లో భారత్ ఒకటి. ప్రపంచంలోని 6.5 శాతం వన్యప్రాణులు భారత్‌లోనే ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా గల స్తన్యజీవుల్లో 7.6 శాతం, పక్షిజాతుల్లో 12.6 శాతం భారత్‌లో కనిపిస్తాయి. భారత్‌లో ఎక్కువగా వేటగాళ్ల బారిన పడుతున్న వాటిలో పెద్దపులులు, ఖడ్గమృగాలు, ఏనుగులు, నక్షత్ర తాబేళ్లు వంటివి ఉంటున్నాయి. చర్మం కోసం, పంజా, గోర్లు, ఇతర శరీర భాగాల కోసం వేటగాళ్లు పెద్దపులులను వేటాడుతున్నారు. చైనీస్ సంప్రదాయ వైద్యంలో పెద్దపులి శరీర భాగాలకు విపరీతమైన గిరాకీ ఉంది. దంతాల కోసం ఏనుగులను, కొమ్ముల కోసం ఖడ్గమృగాలను పొట్టన పెట్టుకుంటున్నారు. వీటిని గృహాలంకరణలుగా వాడటంపై రకరకాల నమ్మకాలు ప్రచారం ఉండటంతో వీటికీ గిరాకీ ఎక్కువగానే ఉంటోంది. ఫెంగ్‌షుయి నమ్మకాల కారణంగా కొన్ని దేశాల్లో నక్షత్ర తాబేళ్లను పెంచుకుంటున్నారు. సాధారణంగా వీటిని సజీవంగానే విదేశాలకు తరలిస్తుంటారు చైనా, మలేసియా, ఇండోనేసియా వంటి దేశాల్లో పులులు, ఖడ్గమృగాల శరీర భాగాలకు విపరీతమైన గిరాకీ ఉండటంతో అక్రమ మార్గాల గుండా వీటిని తరలిస్తున్నారు. ఇదివరకటి కాలంలో అడవి జంతువుల వేట కోసం వేటగాళ్లు ఉచ్చులు, మామూలు తుపాకులు ఎక్కువగా వాడేవారు.

ఇటీవలి కాలంలో భారీ జంతువులను వేటాడటానికి అధునాతనమైన తుపాకులతో పాటు కొందరు పశువైద్యులు జంతువులకు శస్త్రచికిత్సలు చేసేటప్పుడు వాడే మత్తుమందులు, విషం సైతం వినియోగించి, జంతువులను మట్టుబెడుతున్నారని 'ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ ది కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ (ఐయూసీఎన్) వెల్లడించింది. భారతీయ ఖడ్గమృగాలు (ఇండియన్ రినో) ఒకప్పుడు పాకిస్తాన్, భారత్, బంగ్లాదేశ్, నేపాల్, భూటాన్ భూభాగాల్లో విరివిగా కనిపించేవి. ప్రస్తుతం వాటి సంఖ్య 2,500 లోపే ఉండటంతో అతి అరుదుగా మాత్రమే కనిపిస్తున్నాయి

# నోటి దుర్వాసనకు చెక్..

## బుగ్గన పెట్టుకున్నారంటే వాంతులు, వికారం దూరం! ఇంకా





కాస్త తలనొప్పిగా అనిపిస్తే చాలు అల్లం ఛాయ్ వైపు చూస్తారు చాలా మంది! అంతేనా వాంతులు అయ్యేవాళ్లు బుగ్గన ఓ అల్లం ముక్కను పెట్టుకుంటారు.. ఇలా అల్లం మన నిత్యజీవితంలో భాగమైపోయింది. నిజానికి ప్రాచీన కాలం నుంచే ఇది ఉపయోగంలో ఉంది. వంటకాల్లోనూ, సంప్రదాయ ఔషధాల తయారీలోనూ దీనిని వినియోగిస్తారు. మన దేశంతో పాటు దక్షిణాసికాయ దేశాల్లో కూడా అల్లం పంటను సాగు చేస్తున్నారు. పచ్చి అల్లం, ఎండిన అల్లం, అల్లం పొడి, అల్లం నూనె, అల్లం జ్యూస్ .. అవసరాన్ని బట్టి ఏ రూపంలోనైనా దీనిని వాడుకోవచ్చు.



**అల్లంలో ఉండే పోషకాలు:** అల్లంలో కార్బోహైడ్రేట్లు(పిండిపదార్థాలు) ఉంటాయి. పీచు పదార్థాలను కూడా కలిగి ఉంటుంది. ఇక విటమిన్లలో విటమిన్ బీ3, బీ6, విటమిన్ సీ ఉంటాయి. వీటితో పాటు ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, ఫాస్పరస్, జింక్, ఫొలేట్, నియాసిన్ అల్లంలో ఉంటాయి. ఖనిజలవణాలు కూడా పుష్కలం. యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి.

**ఒక టేబుల్ స్పూన్ తాజా అల్లంలో లభించే పోషకాలు** 4.8 కేలరీలు 1.07 గ్రాముల పిండిపదార్థాలు .12 ఫైబర్ .11 ప్రొటీన్ .05 కొవ్వులు .1 షుగర్ వీటితో పాటు పైన చెప్పుకొన్న పోషకాలు తగు మోతాదుల్లో లభిస్తాయి.



**అల్లం తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు:** ఇందులోని జింజరాల్ యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు కలిగి ఉంటుంది. ఒత్తిడిని దూరం చేసి మెదడును ప్రశాంతంగా ఉంచడంలో తోడ్పడుతుంది. నోటి దుర్వాసన పోగొట్టేందుకు అల్లం చక్కని విరుగుడుగా పనిచేస్తుంది. ఆకలిని పెంచే గుణాలు అల్లంలో ఉంటాయి. అల్లం అరుచిని పోగొడుతుంది. అల్లం బుగ్గన పెట్టుకుంటే.. దీని రసం మెల్లగా లోపలికి వెళ్తూ వాంతులు వచ్చే భావన, వికారాన్ని తగ్గిస్తుంది. గొంతులో నస ఉన్నా అల్లంతో చెక్ పెట్టేయవచ్చు. జలుబు, దగ్గును దూరం చేస్తుంది అదే విధంగా కఫ సమస్యను కూడా తగ్గిస్తుంది. బరువు తగ్గడం(కేలరీలను బర్న్ చేసి)లోనూ ఉపయోగపడుతుంది. అల్సర్, కీళ్ల నొప్పులు, అజీర్తి, మధుమేహం వంటి సమస్యలను దూరం చేస్తుంది. రుతుస్రావ సమయంలో వచ్చే నొప్పిని తగ్గిస్తుంది. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో కీలకంగా వ్యవహరిస్తుంది. కాన్సర్ ముప్పును కూడా తగ్గిస్తుంది. ఇన్‌ఫెక్షన్లను దూరం చేస్తుంది.

# రోజూ బీరు తాగితే మెదడుకు ముప్పు : తాజా అధ్యయనం



లండన్ : ఆరోగ్యంగా జీవించాలంటే మద్యానికి దూరంగా ఉండాలని వైద్యులు చెబుతుంటారు. వైన్ పరిమితంగా తీసుకుంటే పలు ఆరోగ్య ప్రయోజనాలున్నాయని కొన్ని అధ్యయనాలు వెల్లడించినా వైద్యులు మద్యం తీసుకోమని సూచించడం అరుదు. అయితే విస్కీ, బీరు, వోడ్కా వంటివి ఆరోగ్యానికి హానికరమేనని చెబుతుంటారు. మద్యం దుష్ప్రభావాలపై పలు అధ్యయనాలు ఎన్నో విషయాలు వెల్లడించాయి. ఇక తాజా అధ్యయనం ప్రకారం నిత్యం బీరు తీసుకుంటే మెదడు పదేండ్లు వయసు మీరుతుందని వెల్లడైంది. బీరు తాగడం మెదడు ఆరోగ్యాన్ని నేరుగా ప్రభావితం చేసేందుకు సంబంధం ఉందని నేచర్ కమ్యూనికేషన్స్‌లో ప్రచురితమైన అధ్యయనం స్పష్టంచేసింది. 36,000 మంది బ్రైన్ స్కాన్స్, వారి డ్రింకింగ్ హ్యాబిట్స్‌ను పరిశీలించిన మీదట అధ్యయనం ఈ వివరాలు వెల్లడించింది. రోజుకు రెండు సార్లు బీరు తీసుకునే 50 ఏండ్లు పైబడిన వారి మెదడు ఈ అలవాటు లేని వారితో పోలిస్తే పదేండ్లు వయసుమీరిందని పరిశోధనలో వెల్లడైంది. రోజుకు ఒక పింట్ బీరును తీసుకునే వారిలో బ్రెయిన్ రెండేండ్ల పాటు వయసు పెరిగినట్టు గుర్తించారు. మెదడులో ఉండే గ్రే, వైట్ మ్యాటర్ మద్యంతో ప్రభావితమవుతుందని పరిశోధనలో కనుగొన్నారు. బీరును తీసుకోవడం మరింత కాలం కొనసాగిస్తే మెదడుపై తీవ్ర ప్రభావం చూపుతుందని అధ్యయనం హెచ్చరించింది. దీర్ఘకాలం బీరు తాగితే కాలేయం వంటి కీలక అవయవాలూ దెబ్బతినే ప్రమాదం ఉంది.

# ఇక ఆలోచించనక్కర్లేదు..


## కాస్త కాంట్రాస్ట్ కలర్‌తో కొత్తగా ఇలా!





మగవారి దుస్తులకే పాకెట్స్ ఉంటాయనేది నాటి మాట. మగువల డ్రెస్సులకూ ఉంటాయి. అయితే, అవి సాదా సీదాగా ఉండవు.. ఎంబ్రాయిడరీ సొగసులు అద్ది ఉంటాయి. ప్యాచ్‌వర్క్‌తో మెరుగులు దిద్ది ఉంటాయి. పెయింటింగ్‌తో ముస్తాబు చేసి ఉంటాయి. అద్దకం మెరుపులతో అందంగా ఉంటాయి. పువ్వులు, జంతువుల బొమ్మలతోనూ కొంగొత్తగా ఉంటాయి. ప్లెయిన్ కుర్తాకు లేదా టాప్‌కు పాకెట్ కావాలనుకుంటే ఇక ఆలోచించనక్కర్లేదు. కాస్త కాంట్రాస్ట్ కలర్‌తో కొత్తగా ఇలా మెరిపించవచ్చు. ఫోన్, మనీ, కార్డ్స్‌లాంటి విలువైన వస్తువులను బ్యాగ్ లేదా క్లచ్ అవసరం లేకుండానే వెంట తీసుకెళ్లడానికి పాకెట్ సరైన ఎంపిక అవుతుంది. అందుకు, టాప్‌కి కాంట్రాస్ట్ పాకెట్‌ను విడిగా డిజైన్ చేసుకొని, జత చేయచ్చు. పాకెట్ డిజైన్ ఎలా ఉండాలనేది మీ ఎంపికే అవుతుంది. పార్టీలో హైలైట్‌గా నిలిచే పాకెట్ డ్రెస్ చూపరులను ఇట్టే ఆకట్టుకుంటుంది. ఎలాంటి భారం లేకుండా అందరిలోనూ హుందాగా నిలుపుతుంది.

# సక్సెస్ స్టోరీ: యంగ్ అండ్ ఎనర్జిటిక్




కరెంటు బిల్ అనే మాట వినబడగానే... కొండంత భయం ఎదురొచ్చి నిలుచుంటుంది. ఆ కొండను కోడిగుడ్డు స్థాయికి తగ్గించలేమాకరెంటు బిల్లు అనేది పెద్ద ఖర్చు కాదు. విద్యుత్ వృథాను అరికడితే 'బిల్' మనల్ని కనికరిస్తుంది. 'వెరీగుడ్' అని వెన్నుతట్టేలా చేస్తుంది. మరి విద్యుత్ వృథాను అరికట్టాలంటే 26 సంవత్సరాల గోకుల్ శ్రీనివాస్ సక్సెస్ స్టోరీని తెలుసుకోవాల్సిందే...ఒకప్పటి మాదిరిగా ఇంట్లో లైట్ వెలగడానికి మాత్రమే మనం కరెంట్‌ను ఖర్చు చేయడం లేదు. ఇస్త్రీ పెట్టె, ఫ్యాన్, మిక్సీ, ఫ్రిజ్, మైక్రోవేవ్ వోవెన్, కంప్యూటర్... ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయి. విద్యుత్ వినియోగానికే పరిమితమైన మనం 'వృథా'ను అంతగా పట్టించుకోవడం లేదు. లేదా అవగాహన ఉండడం లేదు. ఈ నేపథ్యంలో వచ్చిందే 'మినియన్' డివైజ్. దీని సృష్టికర్త గురించి. హైస్కూల్ రోజుల్లో గోకుల్ శ్రీనివాస్‌కు 'హాకీ' అంటే ప్రాణం. ఈ ఆటలో జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకోవాలని కలలు కన్నాడు. అయితే ఒక ప్రమాదంలో తీవ్రంగా గాయపడడంతో అతని కలలు అవిరైపోయాయి. హాకీ గట్టిగా ఆడలేని పరిస్థితి.

**కట్ చేస్తే...** చదువు పూర్తయిన తరువాత అమెజాన్ ఐటీలో ఉద్యోగం వచ్చింది. సంవత్సరం పూర్తయిన తరువాత 'ఇది మనకు సెట్ అయ్యే జాబ్ కాదు' అనిపించింది. తనకు 'ఎలక్ట్రానిక్స్' అంటే చా...లా ఇష్టం. రకరకాల డివైజ్‌లు తయారుచేశాడు. అలా తయారు చేసిందే మినియన్ (మినింఆన్) సంప్రదాయ విధానాల్లో 'ఎనర్జీ మానిటరింగ్' అనేది సంక్లిష్టమైన విషయం. 'మినియన్' డివైజ్‌తో మాత్రం విద్యుత్ వాడకానికి సంబంధించి మానిటరింగ్, ఎనాలసిస్ చేయడం సులభం. ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్), ఎంఎల్ (మెషిన్ లెర్నింగ్) వైర్‌లెస్ డివైజ్ 'మినియన్' అరచేతిలో ఇమిడిపోయేంత చిన్న సైజ్‌లో ఉంటుంది. వృథాను అరికట్టడం మాత్రమే కాదు... ఏదైనా విద్యుత్ ఉపకరణాన్ని రిపేర్ చేయించాల్సిన పరిస్థితి వస్తే అలర్ట్ చేస్తుంది. 'మినియన్ ల్యాబ్స్' పేరుతో బెంగళూరులో అంకుర సంస్థను మొదలుపెట్టాడు శ్రీనివాస్. ఇది అంతర్జాతీయ స్థాయిలో హిట్ అయింది. ఇళ్లు, ఆఫీసు, ఫ్యాక్టరీ...లలో ఇంధన వృథాను గణనీయంగా అరికడుతూ ప్రశంసలు అందుకుంటోంది. 'విద్యుత్ వృథాను అరికట్టడం అనేది వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాదు సామాజిక బాధ్యత కూడా' అంటారు. యువత 'మినియన్'లాంటి ఇంధన వృథాను అరికట్టే పరికరాలను మరిన్ని తయారుచేస్తే ఆ బాధ్యత నెరవేర్చడం సులువవుతుంది.

# వెటకారం చేసిన నోళ్లే...

# వేనోళ్ల పొగిడాయి!



'క్వీన్ ఆఫ్ హిల్‌స్టేషన్స్' అని పిలుచుకునే సిమ్లా(హిమాచల్‌ప్రదేశ్)లో డ్రైవింగ్ అనేది అంత సులభమేమీ కాదు. అలాంటి చోట 'సూపర్ డ్రైవర్'గా ప్రశంసలు అందుకుంటోంది మీనాక్షి నేగి. కిన్నార్ ప్రాంతంలోని మారుమూల గిరిజన గ్రామానికి చెందిన మీనాక్షికి 'డ్రైవింగ్'ను వృత్తిగా చేసుకోవాలని ఎప్పుడూ అనుకోలేదు. తండ్రిలా ప్రభుత్వ ఉద్యోగం చేయాలనుకుంది కానీ కుదరలేదు. తమ ఇద్దరు పిల్లలను బైక్ మీద స్కూలుకు తీసుకెళుతుండేది మీనాక్షి. అప్పుడప్పుడూ ఇరుగింటి, పొరుగింటి వారు కూడా తమ పిల్లల్ని బైక్‌పై బడికి తీసుకెళ్లడానికి మీనాక్షి సహాయం తీసుకునేవారు. ఆమె డ్రైవింగ్ నైపుణ్యాన్ని మెచ్చుకునేవారు. ఇంట్లో ఖాళీగా కూర్చోవడం కంటే, డ్రైవింగ్‌నే వృత్తిగా ఎందుకు ఎంచుకోకూడదు? అనుకుంది మీనాక్షి. తన ఆలోచనకు ఎవరూ 'యస్' చెప్పలేదు. ఇక వెటకారాలు సరేసరి. అయినప్పటికీ వెనక్కి తగ్గకుండా ట్యాక్సీ (కార్) కొనుగోలు చేసింది. వెటకారాలు మరింత ఎక్కువయ్యాయి. భర్త, అత్తామామలను ఒప్పించడం చాలా కష్టం అయింది. 'ఏనుగును మేపడం ఎంతో ఇది అంతే' అన్నారు.

సరిగ్గా అదే సమయంలో కోవిడ్ లాక్‌డౌన్ వచ్చింది. బండి తెల్లముఖం వేసింది. వాయిదాలు కట్టడం మీనాక్షికి కష్టమైపోయింది. అలాంటి పరిస్థితుల్లో కూడా ఆమెలో ధైర్యం సడలలేదు. 'అన్నిరోజులు ఒకేలా ఉండవు కదా!' అనుకుంది. అదే నిజమైంది. లాక్‌డౌన్ ఎత్తేశారు. మెల్లగా బండి వేగం పుంజుకుంది 'డ్రైవింగ్ వృత్తిలో మగవాళ్లు మాత్రమే ఉంటారు... అని చాలామంది నమ్మే సమాజంలో ఉన్నాం. మహిళలు నడిపే వాహనాల్లో ప్రయాణించడానికి తటపటాయిస్తుంటారు. అలాంటి వారికి నా డ్రైవింగ్‌తోనే సమాధానం చెప్పాను. వారి ఆలోచన ధోరణిలో మార్పు వచ్చింది, భర్త,అత్తమామలు కూడా మెచ్చుకోవడం మరో ఆనందం' అని చెబుతుంది నలభై రెండు సంవత్సరాల మీనాక్షి. హిమాచల్ ప్రదేశ్‌కు మాత్రమే పరిమితం కాకుండా వేరే రాష్ట్రాలకు కూడా ట్యాక్సీ నడుపుతుంది మీనాక్షి. అయితే, ప్రయాణికుల ఎంపికలో తగిన జాగ్రత్తలు పాటిస్తోంది. ఫ్యామిలీలకు ప్రాధాన్యత ఇస్తుంది. మీనాక్షి ఇప్పుడు పేదమహిళలకు ఉచితంగా డ్రైవింగ్ నేర్పిస్తుంది. 'ఉపాధి అనేది తరువాత విషయం. డ్రైవింగ్ నేర్చుకోవడం ద్వారా తమ మీద తమకు నమ్మకం పెరుగుతుంది. భవిష్యత్ విజయాలకు ఇది పునాది' అంటుంది మీనాక్షి. మీనాక్షి నేగి భవిష్యత్ ప్రణాళిక ఏమిటి సిమ్లాలో ఫస్ట్ ఉమెన్ ట్యాక్సీడ్రైవర్స్ యూనియన్ ఏర్పాటు చేయాలనేది ఆమె కల.

యూనియన్ సరే, అంతమంది మహిళా ట్యాక్సీ డ్రైవర్లు ఎక్కడి నుంచి వస్తారు? అనే సందేహం ఉంటే, మీనాక్షి నేగి నుంచి స్ఫూర్తి పొందిన మహిళలను పలకరించండి చాలు. నేగి కల సాకారం కావడానికి ఎంతోకాలం పట్టదని తెలుసుకోవడానికి!

# క్యాథడ్రెల్ కేక్!..

## ఆ కుటుంబం ఏది చేసినా రిచ్‌గా ఉంటుంది



ఈ ఫొటోలో ఉన్న అమ్మాయి అందమైన భవనం పక్కన కూర్చుని ఫొటో తీసుకుంది. మనం కూడా ఒక ఫొటో తీసుకుంటే భలే ఉంటుంది అనుకుంటున్నారా? అయితే మీరు పప్పులో కాలేసినట్లే. ఎందుకంటే అది నిజమైన భవనం కాదు. అక్షరాల వంద కేజీల కూల్ కేక్. అవునా! అనుకుంటున్నారా మీరు చదివింది కరెక్టే. చూడగానే నోట్లో నీళ్లూరించే కేక్ డెకరేషన్లతో కేక్ ఆర్టిస్ట్‌లు తెగ ఆకట్టుకుంటుంటారు. కేక్ ఆకృతిని చూసి ధరకూడా చూడకుండా కొనేస్తుంటారు కొందరు. కానీ ఈ కేకు వాటన్నింటిలోకి చాలా భిన్నమైనది. అచ్చం ఇలాంటి కేకులు రూపొందించే ఆర్టిస్టే పూనేకు చెందిన ప్రాచీ ధబాల్ దేబ్. వినూత్న ఆలోచనతో ఏకంగా లండన్ వరల్డ్‌బుక్ ఆఫ్ రికార్డు గుర్తింపును తెచ్చుకుంది. బ్రిటన్ రాయల్ కుటుంబం ఏది చేసినా ఎంతో రిచ్‌గా ఉంటుంది. వారు నివసించే భవనాల నుంచి ధరించే దుస్తుల వరకు అంతా ఎంతో ప్రత్యేకంగా ఉంటాయి. ఇలా ఎంతో ప్రత్యేకమైన బ్రిటన్‌కు చెందిన ఓ పురాతన చర్చ్‌ను వీగన్ కేక్‌తో రూపొందించింది ప్రాచి. ప్రపంచ ప్రసిద్ధి చెందిన కేక్ ఐకాన్ ఎడ్డీస్పెన్స్ మార్గదర్శకత్వంలో రాయల్ ఐసింగ్ కళను నేర్చుకుని 1500ల కేకు ముక్కలతో మిలాన్ క్యాథడ్రెల్ చర్చ్‌ను నిర్మించింది. గుడ్లను వాడకుండా వీగన్ పదార్థాలతో కేకు ముక్కలను డిజైన్ చేసింది ప్రాచీ. ముక్కలన్నింటిని కలిపి చర్చ్‌రూపం తీసుకురావడానికి ప్రాచీకి నెలరోజులు పట్టింది. ఆరడుగుల నాలుగు అంగుళాల పొడవైన నిర్మాణమే ఈ రాయల్ ఐసింగ్ కేక్. నాలుగు అడుగుల ఎత్తు, మూడడుగుల పది అంగుళాల వెడల్పుతో తయారు చేసిన ఈ కేకు బరువు వందకేజీలపైనే. ఎంతో సంక్లిష్టమైన నిర్మాణాలను కేక్‌లుగా రూపొందించడంలో ప్రాచీకి నైపుణ్యం ఉండడంతో.. గతేడాది ఫెమినా అత్యంత శక్తిమంతమైన మహిళల జాబితాలో చోటుదక్కించుకుంది.

# హస్తం గూటికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.?

రేవంత్ రెడ్డి బీజేపీలోకి వెళ్తారని ప్రచారం చేయడం వ్యూహంలో భాగమే అని అర్థం అవుతుంది. అయితే ఇది ఓటర్లను ప్రభావితం చేయడం కోసమా, లేక కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఆకర్షించే ప్రయత్నంలో భాగమా అన్నది ఆలోచించాల్సిన విషయం. అయితే ఇప్పటికిప్పుడు కేసీఆర్ చెప్పినట్లు అధికార మార్పు జరగడం అంత సులువైన విషయం కాదు. పార్లమెంట్ ఎన్నికల్లో ఫలితాలు కాంగ్రెస్, బీజేపీలకు అనుకూలంగా ఉంటాయని సర్వేలు చెబుతున్నాయి. సర్వేలు చెప్పినట్లు వస్తే, బీఆర్ఎస్ మరో ఐదేళ్ల పాటు తెలంగాణ రాజకీయాల్లో గడ్డు పరిస్థితులను ఎదుర్కోనక తప్పదు. అయితే 25 మంది ఎమ్మెల్యలను టచ్ లో ఉన్నారన్న వ్యాఖ్యలు మాత్రం చర్చాంశనీయంగా మారింది. జస్ట్ కేసీఆర్ స్టైల్ పొలిటికల్ కామెంటా లేక వ్యూహాత్మంగా ఇది వదిలారా అన్నది మాత్రం రాబోయే కాలంలోనే ప్రస్ఫుటం అవుతుంది.

### కేసీఆర్‌కు కౌంటర్‌గా కోమటి రెడ్డి వాఖ్యలు చేశారా.?

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కేసీఆర్ 25 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమతో టచ్ లో ఉన్నారని చెబితే, కాంగ్రెస్ మాత్రం ఓ అడుగు ముందుకు వేసి ఇప్పటికే బీఆర్ఎస్‌కు చెందిన ముగ్గరు ఎమ్మెల్యేలను తమ వైపుకు తిప్పుకుంది. కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకట్రావులు హస్తం గూటికి చేరారు. అంతే కాకుండా ఇటీవలే 25 మంది ఎమ్మెల్యేలు తమతో టచ్ లో ఉన్నారని వాళ్ల పేర్లు చెబుతానని క్యాబినెట్ మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి ప్రకటించడం విశేషం. అదే రీతిలో కేసీఆర్ కూడా తనతో టచ్‌లో ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేల పేర్లు చెప్పాలని సవాల్ చేశారు. అయితే రెండు వారాల క్రితం జూన్ ఐదో తేదీన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ పార్టీలో చేరతారని ఏకంగా జాయినింగ్ డేట్ కూడా కోమటి రెడ్డి ప్రకటించడం విశేషం. అయితే నిజంగా ఈ పరిణామం జరుగుతుందా లేదా అన్నది పక్కన పెడితే అటు బీఆర్ఎస్, ఇటు కాంగ్రెస్ రెండు పార్టీలు కూడా మైండ్ గేమ్ ను స్టార్ట్ చేశాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బీఆర్ఎస్ కు హింట్ ఇస్తున్నారా.?

ఇలా రెండు పార్టీల మధ్య ఈ మైండ్ గేమ్ స్టార్ట్ అయితే బీజేప కూడా ఈ గేమ్ లోకి ఎంటరయింది. కేంద్ర మంత్రి, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కూడా అయిన కిషన్ రెడ్డి బీఆర్ఎస్ నుండి పాతిక మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లోకి చేరడం ఖాయమని కన్ఫర్మేషన్ ఇవ్వడం కొసమెరుపు. అయితే కిషన్ రెడ్డి నిజంగా తమకున్న సమాచారంతో అన్నారా లేక మైండ్ గేమ్ లో భాగంగా బీఆర్ఎస్ ను దెబ్బకొట్టాలని అన్నారా లేక బీఆర్ఎస్ పార్టీని అప్రమత్తం చేసేందుకు చెప్పారా, అది కాకపోతే బీఆర్ఎస్ పార్టీని అంతమొందించేందుకు రెండు జాతీయ పార్టీలు కలిసి చేస్తోన్న ప్రయత్నామా అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. సాధారణంగా బీజేపీకి ప్రథమ శత్రువు కాంగ్రెస్. అలాంటి కాంగ్రెస్ లోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వెళ్తున్నారని చెప్పడం వెనుక బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ను రెచ్చగొట్టి తమ వైపుకు తిప్పుకునే ప్రయత్నమా అన్న కోణంలోనూ ఈ వ్యాఖ్యలను చూడాల్సి ఉంది. అంటే పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ వేసే పాచికకు ప్రతిగా కేసీఆర్ ద్వారా కాంగ్రెస్ ఎమ్మెల్యేలను లాగి, అధికార పీఠం నుండి హస్తం పార్టీని కూలదోసే ప్రయత్నాన్ని బీజేపీ వెనుక ఉండి చేయిస్తుందా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. 2014లో అధికారంలోకి వచ్చిన వెంటనే కేసీఆర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చీల్చి తన పార్టీలో చేర్చుకున్నారు. అందుకు ఆనాడు ఆయన చెప్పిన కారణం సేమ్ కిషన్ రెడ్డి బహిరంగంగా నేడు చెప్పిన వ్యాఖ్యల్లాగానే ఉన్నాయి. 2014లో టీఆర్ఎస్ , కాంగ్రెస్ ఎమ్మెల్యేలను లాక్కొని తమ ప్రభుత్వాన్ని కూలదోసే కుట్ర చేస్తోందని, ఈ విషయం మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ చెప్పడంతో తాను అప్రమత్తయి ప్రభుత్వాన్ని కాపాడేందుకు ఆపరేషన్ ఆకర్ష్ స్టార్ట్ చేయాల్సి వచ్చిందని చెప్పారు. ఇప్పుడు అదే రీతిలో కిషన్ రెడ్డి 25 మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి వెళుతున్నారని హింట్ ఇవ్వడం మరోసారి కాంగ్రెస్ ను బీజేపీ సాయంతో కాంగ్రెస్ ను గద్దె నుండి దింపే కార్యక్రమం కేసీఆర్ ద్వారా జరుగుతుందా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అంటే ఆత్మరక్షణలో(బీఆర్ఎస్ పార్టీ సంరక్షణలో) భాగంగానే కాంగ్రెస్ ను కూలదోయడం జరిగిందని ముందుగా గ్రౌండ్ ప్రిపేర్ చేసుకోవడంలో భాగామా అన్నది వేచి చూడాలి. అయితే ఇప్పటికిప్పుడు ఇది జరుతుందని చెప్పలేం కాని పార్లమెంట్ ఎన్నికల తర్వాత తెలంగాణలో పరిణామాలు ఎలా ఉంటాయి. అదే రీతిలో ఢిల్లీ పీఠంపై ఎవరు కూర్చోనున్నారు అన్న విషయాలే తదుపరి రాజకీయాల గతిని మార్చుతాయనడంలో సందేహం లేదు. తిరిగి మూడో దఫా ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే మాత్రం తెలంగాణలో తమ ప్రధాన ప్రత్యర్థి అయిన కాంగ్రెస్ న కమలం నేతలు అధికారంలో ఉంచుతారా, దించుతారా అన్నది వేచి చూడాల్సిన అంశం.

### బీఆర్ఎస్‌ను ఖతం చేసే వ్యూహం కాంగ్రెస్, బీజేపీలు అమలు చేస్తున్నాయా.?

దేశంలో ఇప్పటికే. ప్రాంతీయ పార్టీలను రూపుమాపడమో లేక తమ గుప్పిట్లో పెట్టుకునే రాజకీయాలను బీజేపీ అమలు చేస్తోంది. ఈ క్రమంలో తెలంగాణలో బీఆర్ఎస్ ను ఖతం చేసే వ్యూహంతో ఆ పార్టీ నేత కిషన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారా అన్న అనుమానాలు ఉన్నాయి. రెండు జాతీయ పార్టీలు కలిసి బీఆర్ఎస్ ను ఖతం చేసే వ్యూహంతో ఉన్నాయా అన్నది కూడా వేచి చూడాల్సిన అంశం. కాంగ్రెస్ విముక్త భారత్ ను ఇప్పటి వరకు అమలు చేసిన బీజేపీ ఆయా రాష్ట్రాల్లో బలంగా ఉన్న ప్రాంతీయ పార్టీలను బలహీనం చేసే రీతిలో ఇప్పటికే పావులు కదుపుతోంది. అందులో భాగంగా తెలంగాణలో బీఆర్ఎస్ ను లేకుండా చేయడమో లేక కాంగ్రెస్ ను గద్దె దింపేందుకు పావుగా వాడుకోవడమే చేస్తుందనడంలో సందేహం లేదు. అయితే మళ్లీ బీఆర్ఎస్ బలపడేలా బీజేపీ సాయం చేస్తుందా అన్న కోణంలోను చూడాల్సి ఉంది. అయితే ఏది ఏమైనా పార్లమంట్ ఎన్నికల ఫలితాల తర్వాతనే అసలు గేమ్ స్టార్ట్ అవుతందనడంలో సందేహం లేదు. అప్పుడే ఏ పార్టీ ఏ పావు కదుపుతుందో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## పెట్రోల్, డీజిల్ కారణంగానే రాజ్‌కోట్ అగ్ని ప్రమాదం

గేమింగ్ జోన్‌లో 2 వేల లీటర్ల డీజిల్, 1500 ల లీటర్ల పెట్రోల్ నిల్వ చేసి ఉందని పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. అయితే గేమింగ్ జోన్‌లో వెల్డింగ్ పనులు జరుగుతుండగా నిప్పు రవ్వలు ఎగిరిపడి మంటలు చెలరేగాయని అవి కాస్తా పెట్రోల్, డీజిల్ నిల్వలకు అంటుకోవడంతో అగ్ని ప్రమాదం సంభవించింది.దీంతో మంటలకు పెట్రోల్, డీజిల్ తోడు కావడంతో భారీ ఎత్తున ఎగిసిపడ్డాయి. ఈ క్రమంలోనే గేమింగ్ జోన్ పై కప్పు ఫైబర్‌తో తయారు చేసి ఉండటం అందులోని ఇతర సామాన్లకు వేగంగా మంటలు వ్యాపించడంతో చూస్తుండగానే భారీ ప్రమాదం జరిగిందని చెబుతున్నారు. ఈ క్రమంలోనే ఫైబర్ పైకప్పు కూలిపోవడంతో దాని కింద చాలా మంది చిక్కుకుని బయటకు రాలేక ప్రాణాలు కోల్పోయారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాలు బాగా కాలిపోయి గుర్తు పట్టలేని స్థితిలో ఉండటంతో వాటికి డీఎన్ఏ పరీక్షలు చేసి కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్నారు. దీంతో రాజ్‌కోట్ సివిల్ హాస్పిటల్‌లో బాధిత కుటుంబ సభ్యుల ఆర్తనాధాలతో మారుమోగుతున్నాయి. అయితే వేసవి సెలవులు కావడం, పైగా వీకెండ్ శనివారం కావడంతో జనాల రద్దీ భారీగా ఉందని అధికారులు తెలిపారు. దీనికి తోడు సాధారణంగా గేమింగ్ జోన్‌లోకి ఎంట్రీ అయ్యేందుకు టికెట్ ధర రూ.500 ఉండగా ఆఫర్ ప్రకటించి దాన్ని కేవలం రూ.99 లకే అందించారని అందువల్లనే శనివారం గేమింగ్ జోన్‌లో ప్రజలు భారీగా చిన్న పిల్లలతో వచ్చారని అధికారులు వెల్లడించారు.

## 50 రోజుల్లోనే రూ.1100 కోట్ల

# కుంభకోణం

కాంగ్రెస్ ప్రభుత్వంతో ఏ పని కాదంటూ తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు కేటీఆర్. మహిళలకు రూ. 2500 ఇవ్వడానికి ఈ ప్రభుత్వానికి సమయం లేదని మండిపడ్డారు. ఆసరా పెన్షన్లు కనిపించట్లేదన్నారు, రూ. 2 లక్షల రుణమాఫీ చేసే తెలివి లేదంటూ విమర్శలు గుప్పించారు. సంక్షేమపథకాల విషయంలో ఇంత నిర్లక్ష్యంగా ఉన్న ప్రభుత్వం గ్లోబల్ టెండర్ల కోసం మాత్రం జనవరి 25 రోజునే కమిటీ వేసి అదే రోజు గైడ్ లైన్స్ ఇవ్వడం, ఆ రోజే టెండర్లను పిలవడం కూడా జరిగిపోయిదని కేటీఆర్ వివరించారు. రాష్ట్రంలో ఉండే రైస్ మిల్లర్లు 2,100 ధాన్యం కోనుగోళ్లు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వానికి తెలిపారని కేటీఆర్ తెలిపారు. రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి ఆఫర్ ఇస్తే దాన్ని రిజెక్ట్ చేసి వారి మాట వినకుండా గ్లోబల్ టెండర్ల పేరిట కొన్ని నిబంధనలు పెట్టి మిల్లర్లను పక్కన పెట్టారన్నారు. గతంలో కేంద్రియ బండార్ అనే సంస్థను బ్లాక్ లిస్ట్ చేశామని తెలిపారు. ఈ ప్రభుత్వం బ్లాక్ లిస్ట్‌లో ఉన్న సంస్థను రూల్స్ బ్రేక్ చేసి తొలగించి నాలుగు కంపెనీలతో కుమ్మకు అయ్యారని వెల్లడించారు.

ఈ నాలుగు సంస్థలు మనిలాండరింగ్‌కు పాల్పడుతూ 4 వేల మంది మిల్లర్లను బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఈ కుంభకోణంలో హైదరాబాద్ నుంచి ఢిల్లీ పెద్దల దాకా అనేకమంది హస్తం ఉందన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు కేటీఆర్. ఈ మొత్తం వ్యవహారంలో పెద్ద ఎత్తున మనీలాండరింగ్ జరిగినా కేంద్ర ప్రభుత్వం మాత్రం ఎందుకు స్పందించలేదని తెలిపారు. దీనిపై కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని ఎఫ్సీఐ సంస్థ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. గతంలో అన్ని అనవసరమైన విషయాలపైన అడ్డగోలుగా నోరు పారేసుకున్న రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే.. ఈ రెండు టెండర్ల వ్యవహారంలో సిట్టింగ్ జడ్జి విచారణ చేయించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో కేంద్రం, ఎఫ్సీఐ, రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే ఈ వ్యవహారాన్ని వదిలిపెట్టమని, న్యాయపరంగా కేసులు వేసి దోషులను ప్రజల ముందు నిలబెడతామన్నారు. తప్పకుండా ఆధారాలతో సహా వీళ్లందరిని న్యాయస్థానాలతో పాటు ప్రజా కోర్టులోనూ ఎండగడతామన్నారు.

# పోస్టల్ బ్యాలెట్‌పై ఈసీ మార్గదర్శకాలు

వాటిని తిరస్కరించవచ్చు. అలాగే, పోస్టల్ బ్యాలెట్ పేపర్‌పై నిబంధనల ప్రకారం ఓటు నమోదు చేయకపోయినా, ఆ ఓటు తిరస్కరించవచ్చు.' అని ఈసీ పేర్కొంది. మరోవైపు, జూన్ 4న ఎన్నికల కౌంటింగ్‌కు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. కేంద్రాల వద్ద నిరంతరం సీసీ కెమెరాల పర్యవేక్షణ సహా కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులు సమన్వయంతో భద్రతను పర్యవేక్షించనున్నారు. జిల్లాల్లోని అన్ని కౌంటింగ్ కేంద్రాలను అధికారులు పరిశీలిస్తున్నారు. కేంద్రాల వద్ద హైస్పీడ్ ఇంటర్నెట్, టేబుళ్ల నిర్వహణ, ఇతర సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులను సీఈవో ఎంకే మీనా ఆదేశించారు. కౌంటింగ్‌కు హాజరయ్యే సిబ్బందికి, అధికారులకు, ఏజెంట్లకు, నియోజకవర్గం అభ్యర్థులకు అల్పాహారం, భోజనం, మంచినీళ్లు సహా ఇతర సదుపాయాలు ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. కౌంటింగ్ కేంద్రంలోకి సెల్ ఫోన్ అనుమతి ఉండదు. వీటిని భద్రపరిచేందుకు ప్రతి కేంద్రంలోనూ ఓ ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయనున్నారు.

# ఫలితాలు రాకముందే వైసీపీ చేతులెత్తేసిందా.?

వేసివుంటారని భావిస్తున్నారు. కొత్త ఓటు వచ్చిన యువతలో మెజారిటీ ఓట్లు కూటమికి దక్కాయని భావిస్తున్నారు. సినీహీరోగా పవన్ కల్యాణ్ ఉండటం, అభిమానులు ఎక్కువగా ఉండటంతో కొత్తగా ఓటు వచ్చిన ఆయన అభిమానులంతా కూటమిని ఆదరించినట్లు స్పష్టమవుతోంది.

### కూటమికి ఓటు వేయించిన ప్రభుత్వ ఉద్యోగులు

ఐదు సంవత్సరాలుగా రాష్ట్రంలో అభివృద్ధి అనేది లేకపోవడం, రాజధాని విషయంలో ప్రభుత్వం దాగుడు మూతలు ఆడటం, అమరావతిని గాలికి వదిలేయడం, ఉద్యోగాల కల్పనలో ఘోరంగా విఫలమవడం, సరైన రహదారులు లేకపోవడం, విద్యుత్తు బిల్లులు తీవ్రంగా పెరగడం వంటి కారణాలతో నిరుద్యోగులు, చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తున్నవారంతా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసినట్లు స్పష్టమవుతోంది. ఇది కాకుండా ప్రభుత్వ ఉద్యోగుల ఇళ్లల్లో కనీసం మూడు నుంచి నాలుగు ఓట్లు ఉంటాయి. నెలవారీ జీతమే సరిగా అందుకోవడంలేదు కాబట్టి ఇంట్లో కుటుంబ సభ్యులను కూడా కూటమికి ఓటు వేయించినట్లు భావిస్తున్నారు.

### టీడీపీవైపు మొగ్గిన మైనార్టీలు

టీడీపీ బీజేపీతో పొత్తు పెట్టుకుంది కాబట్టి మైనార్టీలంతా గుంపగుత్తగా తమకు ఓటేస్తారని వైసీపీ భావించింది. అయితే మొదటి నుంచి తెలుగుదేశం పార్టీవైపు మొగ్గచూపే మైనార్టీలంతా యథావిధిగానే టీడీపీకి ఓటేసినట్లు స్పష్టమవుతోంది. ఇలా పలు కారణాలను విశ్లేషించిన సెఫాలజిస్టులు కూడా ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో మొగ్గు కూటమివైపే ఉందని చెబుతున్నారు. జూన్ నాలుగున ఫలితాలు వచ్చినప్పుడే ఈ అంచనాలు సరైనవేనా? కాదా? అన్నది తేలుతుంది. అప్పటివరకు వేచిచూడటమే.

## రూ.30 కోట్లతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్ల కొనుగోలు

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పోలింగ్ప్రశాంతంగా జరిగేందుకు చర్యలు చేపట్టింది. ఈ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో 52 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. మహబూబాబాద్ జిల్లాలో 36 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 34,933 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

## తెలంగాణలో ఈదురుగాలులతో వర్ష బీభత్సం

### హైదరాబాద్‌లో భారీ వర్షం

మరోవైపు, హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. ఆదివారం మధ్యాహ్నం నుంచి ఈదురుగాలులతో పాటు ఉరుములు, మెరుపులతో వాన పడుతోంది. అంబర్ పేట, కాచిగూడ, నల్లకుంట, ఉప్పల్, మన్సూరాబాద్, మల్కాజిగిరి, తుర్కయాంజల్ ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. అటు, ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, పెద్దఅంబర్‌పేట, అబ్దుల్లాపూర్‌మెట్‌లో ఈదురు గాలులతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. వనస్థలిపురంలో గాలులకు పలుచోట్ల చెట్లు విరిగిపడ్డాయి. అలాగే, ఘట్కేసర్ మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. గాలి బీభత్సానికి ఈసీఐఎల్ వెళ్లే దారిలో చెట్లు విరిగి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

### సంగారెడ్డి జిల్లాలో..

అటు, సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో నిర్మాణంలో ఉన్న భవనం పైనుంచి పడి ఓ మేస్త్రీ ప్రాణాలు కోల్పోయాడు. భవనానికి ప్లాస్టరింగ్ చేస్తుండగా ఏడో అంతస్తు నుంచి జారిపడి బెంగాల్‌కు చెందిన మమ్జుల్ షేక్ (33) అనే మేస్త్రీ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తెలంగాణ ప్రతిష్ట చాటేలా 'జయ జయహే తెలంగాణ' సంగీతం

తెలంగాణ జననీ జయకేతనం' గేయాన్ని తెలంగాణ ప్రభుత్వం ఫిబ్రవరిలో రాష్ట్ర గేయంగా రాష్ట్ర కేబినెట్ ఆమోదించింది. తెలంగాణ ఏర్పడక ముందు నుంచి ఈ గేయం ప్రజాదరణ పొందింది. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో కోట్లాది మంది ఉద్యమకారుల్లో ఈ గేయం స్ఫూర్తి నింపింది. తెలంగాణలోని విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రభుత్వేతర కార్యక్రమాలలో తెలంగాణ గీతంగా, ప్రార్థనా గీతంగా ఈ గేయాన్ని ఇప్పటికే ఆలపిస్తున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక ఆ గేయానికి రాష్ట్ర గేయంగా అధికారిక హోదా కల్పించారు. ఈ నేపథ్యంలోనే ఈ పాటకు సంగీతాన్ని సమకూర్చాల్సిన బాధ్యతను సీఎం రేవంత్ రెడ్డి ప్రముఖ సంగీత దర్శకుడు కీరవాణికి అప్పగించారు. సీఎం క్యాంపు కార్యాలయంలో ఈ నెల 21న సీఎం రేవంత్ రెడ్డితో కీరవాణి భేటీ అయ్యారు. తెలంగాణ ఖ్యాతిని చాటిన 'జయ జయహే తెలంగాణ' పాటకు స్వరాలు చేకూర్చాలని కోరారు. అనంతరం కీరవాణి, అందెశ్రీలకు జ్ఞాపికలను అందించి సత్కరించారు. త్వరలో 'జయ జయహే తెలంగాణ' గేయం సరికొత్తగా రూపుదిద్దుకోనుందని తెలంగాణ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఐపీఎల్ టైటిల్ కోల్‌కతాదే

కొట్టిన సన్‌రైజర్స్ హైదరాబాద్ టైటిల్ పోరులో అభిమానులను నిరాశపరిచింది ఐపీఎల్ ఫైనల్ చరిత్రలోనే అత్యల్ప స్కోర్ నమోదు చేసిన జట్టుగా సన్‌రైజర్స్ చెత్త రికార్డు మూటగట్టుకుంది. వరుస మ్యాచ్ లలో విధ్వంసకర స్కోర్ తో, మెరుపు బ్యాటింగ్‌తో బౌలర్లను భయపెట్టిన హైదరాబాద్ బ్యాటర్లు చివరి మ్యాచ్ కి చేతులెత్తేసారు.

పోనీ బౌలర్లు అయినా రాణించారా అంటే అదీ లేదు. అతి కష్టం మీద రెండు వికెట్లు తీశారు. పరుగులను కట్టడి చేయలేకపోయారు. దీంతో హైదరాబాద్ జట్టు 8 వికెట్ల తేడాతో చిత్తు చిత్తుగా ఓడిపోయింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్దేశించిన 114 పరుగుల లక్ష్యాన్ని కోల్‌కత్తా జట్టు కేవలం 10.3 ఓవర్లలోనే రెండే రెండు వికెట్లు కోల్పోయి ఛేదించింది.

వెంకటేశ్ అయ్యర్ 26 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సులు లతో 52 పరుగులు చేశాడు. రెహ్మానుల్లా గుర్బాజ్ 32 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సులతో 39 పరుగులు చేసి రాణించాడు. మొత్తానికి 8 వికెట్లతో గెలుపొందిన కోల్‌కతా ముచ్చటగా మూడో టైటిల్ తన ఖాతాలో వేసుకుంది.

## గుట్కా తయారీ, అమ్మకంపై నిషేదం

ఆదేశించారు. డ్రగ్స్ కేసుల్లో సెలెబ్రిటీలున్నా ఎంత పెద్దవారున్నా ఉపేక్షించొద్దని క్లియర్‌గా చెప్పేశారు. అవసరమైతే డ్రగ్ కంట్రోల్ బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రంలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపాలని తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రణాళికలు రూపొందించి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఇదిలా ఉండగానే ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది.

రాష్ట్రంలో గుట్కా తయారీ, అమ్మకంను నిషేదం విధిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఆహార భద్రత, ప్రమాణాల చట్టం ప్రకారం ప్రజారోగ్యం దృష్ట్యా గుట్కా తయారీ అమ్మకాలను నిషేధిస్తున్నట్లు వెల్లడించారు. పొగాకు, నికోటిన్, పౌచ్‌లు, ప్యాకేజీ కంటెయినర్లు మొదలైన వాటిలో ప్యాక్ చేసిన గుట్కా/పాన్ మసాలా తయారీ, నిల్వ, పంపిణీ, రవాణా, విక్రయాలను నిషేధించబడినట్లు పేర్కొన్నారు. ఈ నిషేధం 24 మే 2024 నుండి తెలంగాణ రాష్ట్రం మొత్తం అమలులో ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

### రికార్డు స్థాయిలో కోటి దాటిన యాదగిరిగుట్ట

# దేవస్థానం ఒకరోజు ఆదాయం

**- ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకున్న దేవస్థానం అధికారులు**



**రాజాపేట భారత్ జయహెూ, మే 26 :** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆదివారం ఒకరోజు ఆదాయం గతంలో ఎన్నడూ లేని విధంగా కోటి రూపాయలు దాటి రికార్డు సృష్టించింది. ఆదివారం సెలవు రోజుతో పాటు వేసవి సెలవుల ముగింపు వారం కావడంతో రెండు రాష్ట్రాల నుండి భక్తులు సుమారు 81 వేలకు పైగా స్వామివారిని దర్శనానికి విచ్చేశారు. వరుసగా మూడు రోజులు శుక్ర, శని, ఆదివారాలు భక్తుల సంఖ్య రోజురోజుకు పెరగడంతో ఈవో భాస్కరరావు ఆధ్వర్యంలో ఆలయ అధికారులు సిబ్బంది ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టారు. 24వ, తేదీ శుక్రవారం సుమారు 60,000 మంది భక్తులు స్వామివారి దర్శించుకోగా వివిధ కైకర్యాల ద్వారా 48 లక్షల 44 వేల రూపాయలు ఆదాయం రాగా 25వ, తేదీ శనివారం దాదాపు 75,000 మంది భక్తులు దర్శించుకోగా 62 లక్షల 55 వేల రూపాయల ఆదాయం వచ్చింది. ఆదివారం సుమారు 81 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని వివిధ కౌంటర్ల ద్వారా 1.02 కోట్ల రూపాయలు ఆదాయం వచ్చింది. ఈ విషయంపై ఈవో ఆదివారం మాట్లాడుతూ శుక్రవారం బస్సుల ద్వారా 25 వేల మంది శనివారం 29 వేల మంది ఆదివారం 32 వేల మంది ఉచి త బస్సుల ద్వారా కొండపైకి వచ్చి స్వామివారిని దర్శించుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా బ్రేక్ దర్శనం సమయానికి కూడా తగ్గించినట్లు వివరించారు. క్యూలైన్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతులు ఏర్పాటు చేసి అవసరమైన వైద్య పరీక్షలను, వైద్య సేవలను నిర్వహించినట్లు వివరించారు. లడ్డూ, పులిహోర ప్రసాదాలను భక్తులందరికీ అందేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకున్నట్లు ఈవో వివరించారు. రాబోయే రోజులలో కూడా భక్తుల రద్దీకి అనుగుణంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ చర్యలు తీసుకొనున్నట్లు ఆయన చెప్పారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**చేవెళ్ల,మే 26 (భారత్ జయహెూ):** చేవెళ్ల మండల పరిధి అంతారం గ్రామానికి చెందిన శ్రీకాంత్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. మండల పరిధిలోని కౌకుంట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీకాంత్ 10వ తరగతి చదివాడు. విషయం తెలుసుకున్న ఎస్సెస్సీ పూర్వ విద్యార్థులు అందరూ కలిసి శ్రీకాంత్ కుటుంబ సభ్యులకు రూ.35 వేల ఆర్థిక సాయాన్ని ఆదివారం అందజేశారు.

## ఆస్పత్రిలో చేర్పించి ఆర్థిక సహాయం చేసిన గౌటి లక్ష్మణ్



**రాజాపేట, (భారత్ జయహెూ) మే 26** రాజపేటలో మృతుల కుటుంబాలకు సాయం చేస్తూ ప్రత్యేకతను చాటుకుంటున్న గౌటే ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మణ్ ఆదివారం తీవ్ర అనారోగ్యానికి గురైన వ్యక్తిని ఆసుపత్రిలో చేర్పించి ఆర్థిక సాయం అందించారు. రాజపేట మండల కేంద్రానికి చెందిన దొంతి మహేష్ అనుకోకుండా బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ కావడం తో అతన్ని గౌటె ఫౌండేషన్ సభ్యులందరూ తీసుకపోయి ఆర్. వి. ఎం. హాస్పిటల్ లో చేర్పించారు. అంతేకాకుండా 10,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి మానసిక ధైర్యాన్ని కుటుంబానికి నిలిపారు. ఈ కార్యక్రమంలో గౌటె ఫౌండేషన్ చైర్మన్ గౌటే లక్ష్మణ్, సున్నం బట్టి రాజు, కూతురు లింగం, రాజు గౌటే కృష్ణ, కూతురు వినయ్, గౌటే భాస్కర్, గౌటే అరుణ్ , దార్ల నరేష్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాధ్యత కుటుంబ సభ్యులు గౌటె లక్ష్మణ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

### 98/99 ఎస్ ఎస్‌సి విద్యార్థుని విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**రాజాపేట (భారత్ జయహెూ) మే.26** రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నంత పాఠశాల 1998-1999 బ్యాచ్ ఎస్ఎస్ సి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.రఘునాథపురంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు అందరి యొక్క ఆత్మీయంగా 25 సంవత్సరాల కలయిక విద్యార్థి దశలలో ఎన్నో మధురమైన జ్ఞాపకాలను నెరవేసుకుంటూ గుర్తు చేసుకుంటూ ఈ యొక్క ఆత్మీయ సమ్మేళనం వైభవంగా జరపడం జరిగింది.అందరి యొక్క యోగ క్షేమాలు తెలుసుకోవడం ద్వారా అదేవిధంగా అందరి యొక్క అందరి ప్రేమ అనురాగాలు ఈ సమ్మేళనంలో గుర్తు చేసుకుని విద్యార్థులు గురి కావడం జరిగింది.ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల యొక్క యోగక్షేమాలు తెలుసుకొని ఉన్నతమైన స్థాయిలో ఎదిగిన విద్యార్థులను చూసుకొని ఎంతో గౌరవంగా వాళ్లు సంతోషించి ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం

# అజిత్ కుమార్ గుడ్ బ్యాడ్ అగ్లీ షూటింగ్ నయా అప్‌డేట్



కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ నటిస్తోన్న యాక్షన్ డ్రామా గుడ్ బ్యాడ్ అగ్లీ మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తోన్న ఈ మూవీని అధిక్ రవిచంద్రన్ డైరెక్ట్ చేస్తున్నాడు. గుడ్ బ్యాడ్ అగ్లీ షూటింగ్ ఇటీవలే హైదరాబాద్‌లో షురూ అయినట్టు వార్తలు వచ్చాయిని తెలిసిందే. ఈ షెడ్యూల్‌లో అజిత్‌పై వచ్చే ఇంట్రడక్షన్ సాంగ్‌తోపాటు ఓ ఫైట్ సీక్వెన్స్ షూట్ ప్లాన్ చేశారని ఇన్‌సైడ్ టాక్. కాగా తాజా షూటింగ్ అప్‌డేట్ ఒకటి బయటకు వచ్చింది.ప్రస్తుతం సిటీలో గుడ్ బ్యాడ్ అగ్లీ షూటింగ్ కొనసాగుతుండగా.. అజిత్ కుమార్ టీంపై వచ్చే సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారట. హైదరాబాద్ షెడ్యూల్ పూర్తయిన తర్వాత త్వరలోనే అజిత్ టీం రష్యాకు వెళ్లనుందని ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త చక్కర్లు కొడుతోంది. ఇప్పటికే విడుదల చేసిన మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ యాక్షన్ ప్యాక్‌డ్ డ్రామా నేపథ్యంలో ఉండబోతుందని చెప్పకనే చెబుతోంది. ఇప్పటివరకు వచ్చిన కథనాల ప్రకారం ఈ ఇత్రంలో అజిత్ మూడు డిఫరెంట్ షేడ్స్ ఉన్న పాత్రల్లో కనిపించబోతుండగా.. వీటిలో ఒకటి నెగెటివ్ రోల్ అని టాక్. ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. 2025 పొంగళ్ కానుకగా రిలీజ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నరని సమాచారం.అజిత్‌కుమార్ మరోవైపు లీడ్ రోల్‌లో నటిస్తోన్న కు సంబంధించి భారీ క్లైమాక్స్ సీక్వెన్స్ షూట్ కొనసాగుతుందని ఓ వార్త ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తూ అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది. ఈ చిత్రంలో నెగెటివ్ రోల్ కోసం బాలీవుడ్ యాక్టర్లు బాబీ డియోల్, జాన్ అబ్రహాం పేర్లు వినిపిస్తుండగా.. ఎవరిని ఫైనల్ చేశారనేది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది.



# లాంగ్ గ్యాప్ తర్వాత థియేటర్లలో లవ్ మీ.. ఓపెనింగ్ డే కలెక్షన్లు ఎంతంటే..?

థియేటర్లలో సినిమాల సందడి కరువైన నేపథ్యంలో విడుదలైన లవ్ మీకి మంచి రెస్పాన్స్ వస్తోంది. ఈ చిత్రానికి ఓపెనింగ్ డే మంచి వసూళ్లు వచ్చాయి. బాక్సాఫీస్ వద్ద తుఫాన్.. సింగిల్ స్క్రీన్‌ల వైభవాన్ని తిరిగి తెస్తుంది.. మొదటి రోజు ప్రపంచవ్యాప్తంగా 4.5 కోట్లు వసూలు చేసింది.. అంటూ మేకర్స్ ట్వీట్ చేశారు. ఈ వసూళ్లు చూస్తే కొన్ని రోజులుగా ఢీలా పడిపోయిన సింగిల్ స్క్రీన్ థియేటర్లకు మళ్లీ మంచి రోజులు వస్తాయని ఖాయమని అర్థం చేసుకోవచ్చు.లవ్ మీలో బేబి ఫేం వైష్ణవి చైతన్య ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది. ఈ చిత్రాన్ని దిల్ రాజు ప్రొడక్షన్స్ పతాకంపై హర్షిత్ రెడ్డి, హన్షిత, నాగమల్లిడి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఓ కుర్రాడు దెయ్యాన్ని ప్రేమించాలనుకుంటే ఎలా ఉంటుంది..? ఏమవుతుంది..? అనే డిఫరెంట్ కాన్సెప్ట్‌తో వచ్చిన ఈ చిత్రానికి రాబోయే రోజుల్లో కలెక్షన్లు ఎలా ఉండబోతున్నాయో చూడాలి మరి.

ఈ చిత్రానికి పీసీ శ్రీరామ్ కెమెరామెన్ కాగా.. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# విశ్వక్‌సేన్ కోసం స్టార్ హీరో..

## గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి ప్రీ రిలీజ్ ఈవెంట్ గెస్ట్ ఎవరంటే..?



మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ నటిస్తోన్న మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో డీజే టిల్లు ఫేం నేహాశెట్టి, అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. మే 31న విడుదల కానుంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రీ రిలీజ్ ఈవెంట్ అప్‌డేట్ అందించారు మేకర్స్.మే 28న నిర్వహించనున్న ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ముఖ్యఅతిథిగా నందమూరి బాలకృష్ణ హాజరుకాబోతున్నట్టు ఇన్‌సైడ్ టాక్. బాలయ్య ఎంట్రీతో సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. బాలకృష్ణ 109వ సినిమాలో విశ్వక్‌సేన్‌కు డైరెక్టర్ బాబీ ఓ రోల్ ఆఫర్ చేయగా.. పలు కారణాల వల్ల మాస్ కా దాస్ తిరస్కరించినట్టు ఇప్పటికే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ చిత్రంలో అయేషా ఖాన్, సాయి కుమార్, గోపరాజ్ రమణ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.ఈ మూవీ నుంచి ఇప్పటికే మాస్ కా దాస్ కత్తి చేతపట్టుకొని శత్రువులను చీల్చి చెండాతున్నట్టుగా ఉన్న లుక్, హీరోహీరోయిన్ల లిప్‌లాక్ పోస్టర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన సుట్టంలా సూసి పోకలా సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. అడవికి గొడ్డలి బ్యాడ్.. కడుపుకి అంబలి బ్యాడ్.. మట్టికి నాగలి బ్యాడ్ అంటూ సాగే మరో పాట సినిమాకు హైలెట్‌గా నిలిచేలా సాగుతోంది.ఈ చిత్రంలో విశ్వక్‌సేన్ లంకల రత్నగా ఊరమాస్ అవతార్‌లో కనిపించబోతున్నాడు. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార సంస్థ బ్యానర్‌తో కలిసి ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు.

# మైత్రి మూవీ మేకర్స్ చేతికి 'గం..గం..గణేశా' నైజాం హక్కులు




టాలీవుడ్ యువ నటుడు ఆనంద్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'గం..గం..గణేశా' ఫన్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని హై-లైఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. ఉదయ్ శెట్టి ఈ సినిమాతో డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్‌తో పాటు ట్రైలర్‌లు విడుదల చేయగా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ చిత్రం మే 31న ప్రేక్షకుల ముందుకు రానుండటంతో సెన్సార్ కూడా కంప్లీట్ చేసుకుంది. సెన్సార్ బోర్డ్ సభ్యులు ఈ సినిమాకు యూ/ఏ సర్టిఫికెట్‌ను అందించారు. ఇదిలావుంటే.. తాజాగా ఈ సినిమా డిస్ట్రిబ్యూషన్ హాక్కులు భారీ ధరకు అమ్ముడైనట్లు తెలుస్తుంది.

ఈ సినిమా నైజాం డిస్ట్రిబ్యూషన్ హాక్కులను టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ మైత్రి మూవీ మేకర్స్ దక్కించుకోగా ఏపీ, కర్ణాటక హక్కులను ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ దక్కించుకుంది. కామెడీతో పాటు రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ప్రగతి శ్రీవాస్తవ, ఎన్ సారిక ఈ చిత్రంలో కథానాయికలుగా నటిస్తుండగా.. ఇమ్మాన్యుయేల్, వెన్నెల కిషోర్, రాజ్ అర్జున్, సత్యం రాజేష్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# కార్తీ 'వా.. వాతియార్' ఫస్ట్‌లుక్ రిలీజ్



తెలుగులో పెద్దగా పరిచయం అక్కర్లేని తమిళ నటుడు కార్తీ. సూర్య తమ్ముడిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి తక్కువ సమయంలోనే స్టార్ హీరోగా ఎదిగాడు. ఇక గతేడాది జపాన్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకున్నాడు. ఇక శనివారం కార్తీ పుట్టినరోజు సందర్భంగా తాను నటిస్తున్న కొత్త ప్రాజెక్ట్‌లను అనౌన్స్ చేశాడు కార్తీ. ఇప్పటికే 96 దర్శకుడు ప్రేమ్ కుమార్.సీ తో మెయ్యళగన్ చిత్రం చేస్తున్నాడు కార్తీ. ఈ చిత్రంలో అర్వింద్ స్వామి కీలక పాత్రలో నటిస్తున్నాడు. అయితే ఈ సినిమాతో పాటు మరో క్రేజీ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేశాడు.


కార్తీ ప్రధాన పాత్రలో నటిస్తున్న మరో చిత్రం వవతియార్(). నలన్ కుమారస్వామి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో కీర్తి శెట్టి కథానాయికగా నటిస్తుండగా.. సత్యరాజ్, రాజ్‌కిరణ్, జీఎం సుందర్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. స్టూడియో గ్రీన్ పతాకంపై కెఇ జ్ఞానవేల్ రాజా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా మూవీ నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేశారు మేకర్స్. ఇక ఈ పోస్టర్‌పై అభిమానుల నుండి విశేష స్పందన లభిస్తోంది. కార్తీ పోలీస్ యూనిఫాంలో నిలబడి, అతని వెనుక ఎమ్‌జీఆర్‌ని అనుకరిస్తున్న వ్యక్తులతో పోస్టర్ ఉంది.

# ఆగిపోయిన 'సలార్ 2'.. క్లారిటీ ఇచ్చిన టీమ్



బాహుబలి తర్వాత 'సలార్'తో ఆ రేంజ్‌లో బ్లాక్ బస్టర్ అందుకున్నాడు రెబల్‌స్టార్ ప్రభాస్. కేజీఎఫ్ ఫేం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ యాక్షన్ థ్రిల్లర్ మరోసారి డార్లింగ్ స్టామీనాను ఇండస్ట్రీకి చాటిచెప్పింది. బాక్సాఫీస్ వద్ద ఏకంగా రూ.700 కోట్లకుపైగా వసూళ్లు సాధించింది. ప్రభాస్‌కు, ఆయన అభిమానులకు ఎన్నో తీపి జ్ఞాపకాలను అందించింది. అయితే ఈ సినిమాకు సీక్వెల్ రానున్న విషయం తెలిసిందే. మొదటి పార్ట్ సలార్: పార్ట్ 1 %-% సీజ్ ఫైర్ అంటూ రాగా.. సలార్: పార్ట్ 2-శౌర్యంగ పర్వం అంటూ రాబోతుంది. అయితే పార్ట్ 2 అనౌన్స్ చేశారు కానీ ఇప్పటివరకు అయితే సెట్స్ మీదకి వెళ్లలేదు. ఇక ఈ మూవీ షూటింగ్ ఎప్పుడు స్టార్ట్ అవుతుందా.. ఎప్పుడెప్పుడు చూద్దామా అని ఫ్యాన్స్? ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ సినిమా షూటింగ్?కు సంబంధించి ఓ వార్త నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఏమైందో తెలీదు కానీ సడెన్?గా ప్రభాస్-డైరెక్టర్ ప్రశాంత్ నీల్?కు మధ్య క్రియేటివ్ డిఫెరెన్సెస్? వచ్చాయని, దీంతో ఎవరి దారి వారు చూసుకున్నారని అంతా అన్నారు. దీంతో ఈ మూవీ షూటింగ్ ఆగిపోయిందంటూ వార్తలు రావడం మొదలయ్యాయి. ఈ సినిమా కాకుండా ప్రభాస్ కూడా వేరే మూవీ ఒకే చెప్పినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలకు కౌంటర్‌గా మూవీటీమ్ తాజాగా క్లారిటీ ఇచ్చింది. సలార్ ఆగిపోయింది అని వస్తున్న వార్తలు అబద్దం. ఇవీ ఫేక్ సలార్ సెట్స్‌లో ప్రభాస్- ప్రశాంత్ నీల్ నవ్వుతూ కనిపించిన ఫొటో ఒకటి సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఈ పోస్ట్?కు 'వారు నవ్వకుండా ఉండలేరు' అంటూ క్యాప్షన్ జోడించింది. దీంతో ఈ రూమర్స్‌కు చెక్ పెట్టినట్లయింది.

# సన్‌రైజర్స్‌కు స్పెషల్ విషెస్ తెలిపిన టాలీవుడ్ సెలబ్రిటీస్



ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్) ఫైనల్‌కు రంగం సిద్ధమైంది. రెండు నెలలుగా మండు వేసవిలో అభిమానులను అద్భుత ఆటతీరుతో అలరించిన లీగ్‌లో ఆఖరి ఆటకు వేళయైంది. లీగ్ స్టేజ్‌లో టాప్- 2లో నిలిచిన జట్లు సన్‌రైజర్స్ హైదరాబాద్- కోల్‌కతా నైట్ రైడర్స్ టైటిల్ కోసం అమీతుమి తేల్చుకోనున్నాయి. ఆదివారం చెన్నై చిదంబరం స్టేడియం ఈ ప్రతిష్ఠాత్మక మ్యాచ్‌కు వేదికగా కానుంది. ఓవైపు 10ఏళ్లుగా మూడో టైటిల్ కోసం ఎదురుచూస్తున్న కోల్‌కతా, మరోవైపు రెండో ఐపీఎల్ ట్రోఫీని నెగ్గాలనే పట్టుదలతో సన్‌రైజర్స్ ఉన్నాయి. దీంతో ఈ మ్యాచ్ హెూరాహెూరీగా ఉండడం ఖాయం అనిపిస్తుంది.ఇక ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు విజయం సాధించాలని టాలీవుడ్ సెలబ్రిటీస్ వీడియో రూపంలో స్పెషల్ విషెస్ తెలిపారు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఆల్ ది బెస్ట్ చెబుతూ.. విజయ్ దేవరకొండ, నాగార్జున, వెంకటేష్, విశ్వక్ సేన్, అంజలి, శ్రీనివాస్ రెడ్డి, అల్లరి నరేష్, రాజ్ తరుణ్, సాయి కుమార్ తదితరులు చేసిన ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది.

ప్రజాప్రశ్న

హైదరాబాద్, సోమవారం 27, మే 2024

# బీజేపీ మళ్లీ నిలబడనుందా.?


# కాంగ్రెస్ కలబడనుందా.?

## 400 మార్క్ దాటుతుందా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ హ్యాట్రిక్ కొట్టేందుకు ప్రధాని మోదీ ఆధ్వర్యంలో కమలం పార్టీ ప్రయత్నిస్తోంది. పదేళ్ల పాటు అధికారానికి దూరంగా ఉన్న హస్తం పార్టీ ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు అన్న రీతిలో ఈ ఎన్నికల్లో పోరాడుతోంది. దేశంలోని 543 పార్లమెంట్ సీట్లకు గాను అధికారంలోకి రావాలంటే ఏ పార్టీ అయినా పార్టీల కూటమి అయినా 272 సీట్లు గెల్చుకోవాలి. అయితే ఈ దఫా 400 సీట్లే లక్ష్యమని బీజేపీ చెబుతూ తమ పార్టీ శ్రేణులను ముందుకు కదిలిస్తుంటే, ఇండియా కూటమిదే అధికారం అంటూ కాంగ్రెస్ ఎన్నికల కదనరంగంలో సాగుతోంది.

### - 400 మార్కు బీజేపీ చేరుతుందా.?

పదేళ్ల పాలన తర్వాత మోదీ సర్కార్‌కు ఇక్కడ కేసీఆర్ ప్రభుత్వానికి వచ్చిన రీతిలోనే వ్యతిరేకత రాక తప్పదు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల వంటి అంశాలపై మధ్య తరగతి, సామాన్యుడి అగ్రహం తప్పదు. ఈ వ్యతిరేకతను అధిగమించేందుకే మోదీ సర్కార్ రామ మందిరం వంటి భావోద్వేగ అంశాన్ని విస్తృతంగా ఈ ఎన్నికల్లో తమ పాశు పతాస్త్రంగా వాడుతోంది. అంతేకాకుండా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తిరిగి రామమందిరం కూలడం ఖాయమని బెదిరింపు ధోరణితో ఓటర్‌ను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది. దీంతో పాటు ఉమ్మడి సివిల్ కోడ్, 370 ఆర్టికల్ రద్దు, సర్జికల్ స్ట్రైక్, పీవోకేను కలుపుకోవడం ఖాయం అని పాజిటివ్ ప్రచారం చేస్తూనే, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కాశ్మీర్ సమస్య తిరిగి రవులుకోవడం ఖాయమని, పాకిస్థాన్, చైనాలకు రాహుల్ మిత్రుడని అభివర్ణించే ప్రయత్నం చేస్తోంది. ఇదంతా దేశంలో ఉన్న ఇతర సమస్యలను ఈ భావోద్వేగ ప్రచారం వెనుక అణగదొక్కడమే కమలనాథుల వ్యూహాత్మక ప్రయత్నం. అయితే బీజేపీ అనుకున్నంతగా ఈ ఎన్నికల ఫలితాలు ఉండవని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 303 సీట్లను గెల్చుకుని మిత్రపక్షాలతో కలిసి ఎన్డీఏ సర్కార్ ఏర్పాటు చేసింది. అదే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేవలం 52 స్థానాలకే పరిమితం అయింది. అయితే ఈ దఫా ఎన్డీఏ సర్కార్ 400 మార్కు చేరుకోవాలని బీజేపీ నేతలు నిర్దేశించుకున్నా గత ఎన్నికల్లో గెల్చుకున్న 303 సీట్లను నిలుపుకుంటుందా అన్నది పెద్ద ప్రశ్నగా మారింది. గత ఎన్నికల్లో పాకిస్థాన్‌పై సర్జికల్ స్ట్రైక్ అనే అంశం కాంగ్రెస్, బీజేపీల మధ్య అతి పెద్ద వ్యత్యాసానికి కారణంగా దేశ రాజకీయాలను పరిశీలించే విశ్లేషకులు చెబుతారు. ఈ అంశం బీజేపీపై నమ్మకాన్ని, పాకిస్థాన్ విషయంలో చూపుతున్న మోదీ సర్కార్ చూపుతున్న ధృడ వైఖరికి మద్ధతుగా ప్రజలపై పనిచేసిందని విశ్లేషిస్తారు. ఈ ఎన్నికల్లో అదే రీతిలో రామమందిర నిర్మాణం, 370 ఆర్టికల్ వంటివి ఉపయోగపడతాయన్నది కమలనాథుల విశ్వాసం. అయితే ఆయా రాష్ట్రాల్లో బీజేపీ పరిస్థితి చూస్తుంటే 303 సీట్లు తిరిగి పొందగలదా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌ల్లో అధికారం దక్కించుకున్నా, కర్ణాటకల, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో అధికారం కోల్పోవడం కొంత మేర ఆ పార్టీ దూకుడుకు అడ్డుపడిందనే చెప్పాలి. ఉత్తరాదిన ఇలా ఉంటే దక్షిణాదిన బీజేపీకి బలం లేదు. ఉన్న కర్ణాటక రాష్ట్రంలో అధికారం కోల్పోయింది. కేరళ, తమిళనాడులో బలం లేదు. బలమైన మిత్రపక్షాలు లేవు. తెలంగాణలో 17 స్థానాల్లో సింగిల్ డిజిట్ స్థానాలు బీజేపీ గెల్చుకోవచ్చునేమో గాని డబుల్ డిజిట్ గెల్చుకోవడం అంత సులువేమీ కాదు. ఏపీలో జనసేన, టీడీపీలతో బీజేపీ జట్టు కట్టి పోటీ చేయడం కొంత ఊరటనిచ్చేలా కొన్ని స్థానాలు గెలిచినా.. దక్షిణాదిన మాత్రం అనుకున్న రీతిలో కమలం పార్టీ పార్లమెంట్ స్థానాలు గెలిచే అవకాశం లేదని దక్షిణాది రాష్ట్రాల రాజకీయ నిపుణులు చెబుతున్నారు. అసలు బీజేపీ దక్షిణాది రాష్ట్రాలపై దృష్టి పెట్టడానికి కారణం ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్లు తగ్గుతాయన్న భయంతోనే అని చెబుతున్నారు. ఉత్తర భారతంలో తగ్గే సీట్లను దక్షిణ భారత రాష్ట్రాల నుంచి గెల్చుకోవడం ద్వారా భర్తీ చేయవచ్చన్న వ్యూహం అమలు చేస్తున్నారని పేర్కొంటున్నారు. అయితే ఈ వ్యూహం అనుకున్నంతగా ఇక్కడ అమలయ్యే పరిస్థితి లేదన్న వాదన వినిపిస్తుంది. ఇక ఉత్తరప్రదేశ్‌లో ఈ దఫా సీట్లు తగ్గి ఇండియా కూటమికి లబ్ధి చేకూరుతుందని చెబుతున్నారు. పశ్చిమబెంగాల్‌లో సీట్లు గెలిచినా బీజేపీ కన్నా తృణమూలే ఎక్కువ స్థానాలు గెల్చుకుంటుందన్న వాదన వినిపిస్తోంది. ఢిల్లీ, హర్యానా రాష్ట్రాల్లో ఆప్ నేత కేజ్రీవాల్ అరెస్ట్ వల్ల ఆ పార్టీకి సానుభూతి కలిసి రావచ్చని అంటున్నారు. బీహార్‌లో బీజేపీ-నితీష్ కుమార్ కన్నా ఆర్జెడీ యువ నేత తేజస్వీ యాదవ్ కు క్రేజ్ విపరీతంగా పెరగుతున్నట్లు సర్వేలు చెబుతున్నాయి. ఇక సెవన్ సిస్టర్స్‌గా చెప్పుకునే ఈశాన్య రాష్ట్రాలపై మణిపూర్ అల్లర్లు ప్రభావం చూపే అవకాశం ఉందని, ఇది బీజేపీకి నష్టం చేసే అంశంగా రాజకీయ పండితులు చెప్తున్నారు. ఇలా ప్రతీ రాష్ట్రంలోనూ ఎంతో కొంత బీజేపీ బలం తగ్గవచ్చన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఇందులో నిజానిజాలు ఎలా ఉన్నా 2019 నాటి ఎన్నికల ఫలితాలు తిరిగి పునరావృతం కావడం కష్టమేనని చెబుతున్నారు. ఏది ఏమైనా ఇప్పటికీ ప్రధాని మోదీకే దేశంలో ప్రధాన ఆకర్షణ కలిగిన నాయకుడిగా ప్రజలు గుర్తించడమన్నది నిర్వివాదాంశం. ఎన్నికల బాండ్ల పేరుతో మోదీ మోసానికి పాల్పడ్డారని, అదానీ వ్యవహారంలో మోదీ పాత్ర, మణిపూర్ అల్లర్లప మౌనం వంటి అంశాలు ప్రభావితం చూపుతాయని చెబుతున్నా మోదీ స్వచ్ఛతకు ఇప్పటికిప్పుడు వచ్చే ప్రమాదం ఏదీ లేదన్నది వాస్తవం. అంతే కాకుండా మోదీ ఫాలోయింగ్ కు దగ్గరకు వచ్చే విపక్ష నేతలు లేకపోవడం బీజేపీకి కలిసి వచ్చే అంశంగా చెప్పుకోవచ్చు. అయితే, కొన్ని సర్వేలు చూస్తే మళ్లీ బీజేపీ రావాలని 2019లో కోరుకున్న వారి శాతం కొద్ది మేర తగ్గినట్లు చూపిస్తున్నాయి. అయినప్పటికీ కాంగ్రెస్‌తో పోల్చితే మాత్రం బీజేపీ ముందంజలో ఉందనే సర్వేలు చెబుతున్నాయి.




### - కాంగ్రెస్ చేయి తిరుగుతుందా..

కేంద్రంలో పదేళ్ల పాటు అదికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ఈ ధఫా తమ చేయి తిరగనుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేస్తుందా.? వంద సీట్ల మార్కు దాటితే రాజకీయాలు మారతాయన్నది ఆ పార్టీ నేతల విశ్లేషణ. 2019 ఎన్నికల్లో తమకు కేవలం 52 సీట్లు మాత్రమే తమ పార్టీ సాధించిందని, ఇప్పుడు ఒక్క సీటు పెరిగినా అది బీజేపీ గెలిచిన 303 సీట్లలో నుంచే తమ ఖాతాలోకి చేరతాయని చెబుతుంది. అలా వంద సీట్ల మార్కు దాటితే బీజేపీ 272 మ్యాజిక్ ఫిగర్ కన్నా తక్కువ సీట్లు గెలిచే పరిస్థితి ఏర్పడుతుందన్న ఆశాభావాన్ని హస్తం నేతలు వ్యక్తం చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ బలం తగ్గినట్లు కనబడితే దేశ రాజకీయాల్లో సమూల మార్పు కనబడటం ఖాయమని చెబుతున్నారు. ఆయా రాష్ట్రాల్లో బీజేపీ కూటమిలో ఉన్న పార్టీలు సైతం హస్తం వైపు చూసే పరిస్థితులు తలెత్తుతాయని అంటున్నారు. ఇప్పటివరకు ఎన్డీయే కూటమిలో ఉన్న పార్టీలన్నీ బీజేపీ బ్లాక్ మెయిలింగ్ ద్వారా దారిలోకి తెచ్చుకున్నవేనని, బీజేపీ దెబ్బ రుచి చూసిన పార్టీలేనని చెబుతున్నారు. ఆ పార్టీలకు ఏ మాత్రం అవకాశం వచ్చినా తిరిగి బీజేపీని దెబ్బకొట్టేందుకు వెనుకాడవని, ఈ క్రమంలో కాంగ్రెస్‌తో కలిసి వచ్చేందుకు సిద్ధపడతారన్నది హస్తం నేతల విశ్లేషణ.

అంతేకాకుండా ఇండియా కూటమి పార్టీలతో పాటు ఎన్డీయే భాగస్వామ్య పార్టీలతోనూ కలిసి పని చేసిన అనుభవం కాంగ్రెస్‌కు ఉందని, ఆ పాత మిత్రుల కలయిక అనివార్యం అయితే ఎన్నికల ఫలితాల తర్వాత తిరిగి వాళ్లను సమీకరించుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం అంత కష్టం కాబోదని వ్యాఖ్యానిస్తున్నారు. కాంగ్రెస్ సెంచరీ కొట్టినా, సెంచరీ మార్కు దగ్గరలో ఉన్నా, సెంచరీ దాటినా బీజేపీని మూడోసారి అధికారంలోకి రాకుండా అడ్డుకునేందుకు చాలా వ్యూహాలు కాంగ్రెస్ అమ్ముల పొదిలో ఉన్నట్లు చెబుతున్నారు. బీజేపీ బలం తగ్గి, కాంగ్రెస్ బలం పెరిగితే కమలం పార్టీ అధికారం కోసం చేసే వ్యూహాలన్నీ కాంగ్రెస్ మార్కు రాజకీయం ముందు దెబ్బతింటాయని, ఆ విషయం కమలం నేతలకు తెలుసునని చెబుతున్నారు. అయితే ఎవరి లెక్కలు వారు వేసుకుంటున్నా జూన్ 4వ తేదీ తర్వాతనే రెండు కూటముల లెక్క తేల్చేది మాత్రం భారతీయ ఓటరే. అప్పటి వరకు దేశ రాజకీయాలు ఎలా మారనున్నాయో వేచి చూడాల్సిందే.

# నాగారం మున్సిపల్ పరిధిలో అక్రమ సెల్లార్లు

- అధికారుల నిర్లక్ష్యంతో బారీ షెడ్ల నిర్మాణాలు
- ఎక్కడ చూసినా అడ్డగోలుగా అక్రమనిర్మాణాలు
- చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- రాజకీయ నాయకుల కనుసైంగిలోనే అవినీతి అక్రమాలు

నాగారం (ప్రశ్న న్యూస్) మున్సిపల్ పరిధిలో అవినీతి అక్రమాలు జోరు అందుకున్నాయి. లంచాలు లేనిదే అధికారులు ఉద్యోగం చేసే పరిస్థితి ఎక్కడ కనిపిస్త లేవు ఇక నాగారం మున్సిపల్ పరిధిలో లంచారిస్తే అధికారులు దేనికైనా సై అనేటట్టు తయారంది అవినీతి పరిస్థితి. నాగారం మున్సిపల్ పరిధిలోని ప్రధాన రహదారుల పక్కనే ఇబ్బడి ముప్పడిగా సెల్లార్ నిర్మాణాలు చేపడుతున్నారు. మాస్టర్ ప్లాన్ నిబంధనలను ఉల్లఘించి సెల్లార్ తవ్వకాలు కొనసాగుతున్నా అధికారులు



పట్టించుకోవటం లేదని పలువురు ఆరొపిస్తున్నారు. అధికారులు ఎన్నికల విధుల్లో బీజీగా ఉన్నది చూసీ కొందరు అనుమతులు లేకుండా సెల్లార్ నిర్మాణ పనులు చేపట్టారని ప్రధాన రహాదారి పక్కనే సెల్లార్ తవ్వకాల పనులు జరుగుతున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. అయితే మున్సిపల్ అధికారులతో ముందుగానే మూలాకర్ చేసుకొని లంచాలు తీసుకొని వాళ్ల సూచనల మేరకే నిర్మాణదారులు పనులు చేపట్టారనే విమర్శలున్నాయి. నాగారం మున్సిపల్ పరిధిలో సెల్లార్ నిర్మాణాలతో పాటు ఆక్రమ నిర్మాణాలు విచ్చల విడిగా వెలుస్తున్నా చూసిచూడనట్లు వ్యవహిరించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాంపల్లి నుంచి చర్లపల్లి వెళ్లే దారిలో బారీ షెడ్ల నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. అయితే రెసిడెన్షియల్ జోన్ లో పూర్తిగా కమర్షియల్ నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు పట్టించుకోవటం లేదని పలువురు జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన సంఘటనలున్నాయి. అనుమతులు లేవంటూ గతంలో తూతూ మంత్రంగా కూల్చివేసినప్పటికీ తిరిగి యధాతధంగా షెడ్ల నిర్మాణాలను చేపడుతున్నారు. నాగారం, రాంపల్లి పరిధిలో అక్రమంగా షెడ్ ల నిర్మాణాలు చేపడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ప్రధాన రహదారి పక్కనే అదనపు



అంతస్తుల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. అనుమతులు లేకుండా సెల్లార్ నిర్మాణాలు చేపట్టడమే కాకుండా ఏమాత్రం కనీస జాగ్రత్తలు పాటించకుండానే పనులు చేపట్టడంపై పలువురు అభ్యంతరాలు వ్యక్తవముతున్నాయి. అనుమతులు లేవంటూ గతంలో కూల్చివేశారు. అయినప్పటికీ తిరిగి యధాతధంగా షెడ్ల నిర్మాణాలను చేపడుతున్నారు అంటే అధికారులు లంచాలు తీసుకొని మౌనంగా ఉన్నారన్న విమర్శలు ఉన్నాయి.

### అక్రమ నిర్మాణాలకు అడ్డగా నాగారం మున్సిపల్



నాగారం మున్సిపల్ అక్రమ నిర్మాణాలకు అడ్డగా మారిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిర్మాణాలకో రేటు అధికారుల రూటే సపరేటుగా రూ. లక్షల్లో దండుకుంటున్నట్లు విమర్శలు




వినిపిస్తున్నాయి. నాగారం మున్సిపాలిటీ రాంపల్లి , సత్యనారాయణ కాలనీ ప్రధాన రహదారి లో కమర్షియల్ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి రాజకీయ నాయకుల



అండదండలు కొంతమంది ప్రజాప్రతినిధులు అక్రమ నిర్మాణంలో ప్రోత్సహించడం ఇక్కడ పరిపాటిగా మారింది. నాగారం మున్సిపాలిటీ రాంపల్లి నివాసాల ప్రాంతాన్ని ఏకంగా ఇండస్ట్రియల్ జోన్ మార్చుతున్నారు. ఇక్కడి అక్రమ షెడ్లపైన పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా నోటీసులు జారీ చేస్తూ చేతులు దులుపుకుంటున్నారు. రెసిడెన్షియల్ అనుమతులతో బారీ షెడ్ల నిర్మాణాలు కొనసాగుతున్నా అధికారులు ఏలాంటి చర్యలు చేపట్టడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలకు ప్రజాప్రతినిధులు, అధికారుల అండదండలు మెండుగా ఉండటంతోనే అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని తెలుస్తోంది. దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొట్టుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇక్కడి అక్రమ నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఆ విమర్శల్లో నయాపైసా నిజం లేదు

- విపక్షాల విమర్శలకు ఉత్తమ్ కుమార్ కౌంటర్
- మహేశ్వర్ రెడ్డి తప్పుడు ఆరోపణలు కట్టిపెట్టాలని హితవు
- ఢిల్లీకి డబ్బులు పంపించే సంస్కృతి బీజేపీదేనని విమర్శలు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ధాన్యం కొనుగోలు విషయంలో బీఆర్ఎస్, బీజేపీలు చేస్తున్న విమర్శలకు కౌంటర్ ఇచ్చారు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ప్రసంగించారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు న్యాయం చేస్తున్నామని అన్నారు. తాలు, తరుగు విషయంలో అవినీతి చేస్తే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్, బీజేపీ నేతలపై మండిపడ్డారు. 1.30 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు చెపుతున్నారన్నారు. ఒక్క గింజ సన్న బియ్యం కూడా కొనలేదని ప్రతిపక్షాలు అంటున్నాయని ధ్వజమెత్తారు. రూ.42కు కిలో సన్నబియ్యం ఇస్తే ప్రభుత్వం ఎంతైనా కొనుగోలు చేస్తుందని చెప్పారు. సన్నబియ్యంపై ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదని, సన్నబియ్యంపై టెండర్ పెట్టి రద్దు చేశామని మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. మిల్లర్లపై నిబంధనల ప్రకారం పోయే ప్రభుత్వం తమదని ఉత్తమ్ స్పష్టం చేశారు. తనపై బాధ్యతారహితమైన ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో క్వింటాల్ ధాన్యం ధర రూ.1700 వచ్చిందని, తమ ప్రభుత్వంలో క్వింటాల్ ధాన్యం ధర రూ.2007 పలికిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు రూ.1,100 కోట్ల అదనపు ఆదాయం వచ్చిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. రూ.200 కోట్ల ధాన్యం మాత్రమే ఇప్పటివరకు కొనుగోలు జరిగిందన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరి ధాన్యం కొనుగోళ్లలో రూ.2 వేల కోట్ల అవినీతి ఎట్లా జరుగుతుందని ప్రశ్నించారు. కేంద్రీయ బండారును బ్లాక్ లిస్టులో పెట్టింది, తీసేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని దుయ్యబట్టారు. అందుకే ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారం రాష్ట్రానికి మంచిది కాదని మంత్రి ఉత్తమ్ కుమార్ హితవు పలికారు. తాను ఉత్తమ్ కుమార్ రెడ్డినని తనపై తప్పుడు ఆరోపణలు చేస్తే అస్సలు ఊరుకోనని హెచ్చరించారు.

## విపక్ష కూటమి విజయం కోసం

# పాక్‌లో ప్రార్థనలు

## - ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** ఎస్పీ-కాంగ్రెస్‌తో కూడిన విపక్ష ఇండియా కూటమి విజయం కోసం పాకిస్తాన్‌లో ప్రార్థనలు చేస్తున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సరిహద్దు వెలుపల నుంచి విపక్ష కూటమికి జీహాదీలు మద్దతు ఇస్తున్నారని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోదీ ఆదివారం యూపీలోని బన్స్‌గావ్‌లో జరిగిన ర్యాలీని ఉద్దేశించి ప్రసంగించారు. ఎస్పీ-కాంగ్రెస్ ఓటు జీహాద్‌కు పిలుపు ఇస్తున్నాయని అన్నారు. పక్కా గృహాలు పొందనున్న 3 కోట్ల మంది పేదలు, రూ. 5 లక్షల వరకూ ఉచిత చికిత్స అందుకునే వృద్ధులు, ముద్ర పథకంతో రుణాలు పొందే కోట్లాది యువత, స్వయం ఉపాధి గ్రూపులకు చెందిన 3 కోట్ల మంది మహిళలు జూన్ 4న వెల్లడయ్యే తీర్పు కోసం వేచిచూస్తున్నారని మోదీ పేర్కొన్నారు.

## కరోనా కొత్త

# వేరియంట్ కేసులు..

## - ఆరోగ్యమంత్రిత్వ శాఖ కీలక ఆదేశాలు..!

**సింగపూర్ (ప్రశ్న న్యూస్):** సింగపూర్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా పలుదేశాల్లో కొవిడ్ కొత్త కేసులు నమోదవుతున్న నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. దేశంలోని కొత్త వైరస్ కేసులు నమోదైన నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. ప్రస్తుతం వారంరోజుల పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ర్యాండమ్‌గా శాంపిల్స్ తీసుకుని సర్వే చేపట్టనున్నారు. మారిన కొవిడ్ స్వరూపం కారణంగా ప్రమాదం, ఆందోళన కలిగించే విషయం కాదని ఆరోగ్యశాఖ మంత్రిత్వశాఖ చెందిన అధికారులతో పాటు నిపుణులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం జూన్ రెండోవారంలో జరిగే ర్యాండమ్ శాంపిల్ సర్వే నివేదిక ఆధారంగా తర్వాత వ్యూహాన్ని రూపొందించనున్నారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖలో జరిగిన కీలక సమావేశంలో కొవిడ్ మారిన రూపం ద్వారా ప్రభావితమైన రోగులు, రాష్ట్రాలపై చర్చించారు. సమాచారం మేరకు.. కేపీ.1, కేపీ.2 వేరింట్లకు సంబంధించి 325 వెలుగులోకి వచ్చాయి. ఇందులో దేశంలోని వివిధ రాష్ట్రాల్లో 34 కేపీ.1 వేరియంట్ కేసులు నమోదయ్యాయి. ఇందులో అత్యధికంగా బెంగాల్‌లోని 23 కేసులు రికార్డయ్యాయి. మహారాష్ట్రలో నాలుగు, గుజరాత్, రాజస్థాన్ ఇద్దరికి వైరస్ సోకినట్లు గుర్తించారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం.. గోవా, హర్యానా, ఉత్తరాఖండ్‌లో కొత్త వేరియంట్ కేసులు ఒక్కొక్కటి చొప్పన నమోదయ్యాయి. ఇక దేశంలో ఇప్పటి వరకు సుమారు 290 కేపీ.2 వేరియంట్ కేసులు నమోదవగా.. ఇందులో మహారాష్ట్రలోనే 148 కేసులు నమోదయ్యాయి.పశ్చిమ బెంగాల్‌లో 36, రాజస్థాన్‌లో 21, గుజరాత్‌లో 23, ఉత్తరాఖండ్‌లో 16, గోవాలో 12, ఒడిశాలో 17, ఉత్తరప్రదేశ్‌లో 8, కర్ణాటకలో 4, హర్యానాలో 3, మధ్యప్రదేశ్, ఢిల్లీలో ఒక్కొక్కటి చొప్పున కేసులు నమోదయ్యాయి. దేశవ్యాప్తంగా కొత్త వేరియంట్లు, సబ్ వేరియంట్లపై నిఘా వేసేందుకు ర్యాండమైజ్ శాంపిల్స్ సర్వే సేకరించాలని ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆదేశించింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. కేసులు నమోదైన రాష్ట్రాల్లో రాబోయే రెండువారాల పాటు ఇంటెన్సివ్ మానిటరింగ్‌తో పాటు శాంపిల్స్ సేకరించాలని చెప్పింది.అయితే, వేరియంట్లతో ప్రమాదమేమీ లేకపోయినప్పటికీ.. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పరిస్థితిని నిశితంగా గమనిస్తుందని సంబంధిత శాఖ సీనియర్ అధికారులు తెలిపారు. మరో వైపు డాక్టర్ ఎన్‌కే అరోరా కొత్త కేసులతో భయపడాల్సిన అవసరం ఏమీ లేదని పేర్కొంటున్నారు. వివిధ ప్రాంతాల్లో నమోదవుతున్న కేసులను పరిగణలోకి తీసుకొని ర్యాండమ్ శాంపిల్ సర్వేకు ఆదేశాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588